
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 31.0
కనిష్ఠం 20.4
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 3 జూలై 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	517.60 (144.9362)	25,789	900
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.45 (3.56)	180.67	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	156.429 (21.635)	నిల్	4,000

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.210



ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి

- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో పలు సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యేలు
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన కలెక్టర్లు ఇలా త్రిపాఠి, హనుమంతరావు, తేజస్ నందలాల్ పవార్

జిల్లాకేంద్రంలో మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, విప్ అయిలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎంపీలు కిరణ్‌కుమార్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, బీఎల్ఆర్

నల్లగొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభి వృద్ధికి కృషి చేస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నల్ల గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్యభవన్‌లో బుధ వారం నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మం త్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్లగొండ, సూ ర్యాపేట, యాదాద్రి భ వనగిరి జిల్లాల అభివృద్ధిపై ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్ట ర్లు, అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకా లపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా తో డ్పాడునందిస్తుందని, సీజన్‌లో ఎరువుల సరఫరా లో ఇబ్బందుల్లేకుండా ప్రతిరోజూ మండలస్థాయిలో అధి కారులు సమీక్ష చేయాలన్నారు. గత ప్రభుత్వం రైతు లను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం వచ్చాక..

- మిగతా 6వ పేజీలో...

సస్యశ్యామలం చేస్తాం



ఉమ్మడి జిల్లాలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధానమైన భూసేకరణను వేగవంతం చేయాలి. ఎంపీ లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆర్డీవోలు నిరంతరం నిర్వాసితు లతో మాట్లాడి భూసేకరణ పూర్తిచేయిస్తేనే పథకాలు పూర్తవుతాయి. అటవీశాఖ అనుమతుల విషయంలోనూ కలె క్టర్లు ప్రత్యేకచొరవ తీసుకోవాలి. రాబోయే మూడున్నరేళ్లలో ఉమ్మడి జిల్లాని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. క్షేత్రస్థాయిలో భూసేకరణ సమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు నా చుట్టూ, సెక్రటేరియట్ చు ట్టూ తిరిగితే ప్రయోజనం ఉండదు. బ్రాహ్మణవెల్లంల పెండింగ్ బిల్లుల మంజూరుకు కృషి చేస్తాం. త్వరలో ఈ పనులు పూర్తవుతాయి. ఏఎమ్మార్పీహైలెవల్ కెనాల్ ఆధునీ కీకరణకు రూ.400 కోట్లు మంజూరు చేశామని, త్వరలో టెండర్లు మొదలవుతాయి. డిండి ప్రాజెక్టు గురించి, ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలను గత ప్రభుత్వాలు పట్టించు కోలేదు. డిండి లిఫ్టుకు నీటి వసతి లేదని, నేను మంత్రి అయ్యాకే రూ.1800 కోట్లు మంజూరు చేసి, ఏదుల నుంచి నీటి వసతి కల్పించా. ఈ పనులకు టెం డర్ల ప్రక్రియ కొనసాగుతుంది. అదేవిధంగా నెల్లికల్ ఎత్తిపోతల పథకం మొదటిదశ ను వేగంగా పూర్తి చేయాలి.భూసేకరణ విషయంలో అధికారులు మానవీయ దృక్పథం లో వ్యవహ రించి, వాస్తవ మార్కెట్ ధరకు అనుగుణంగా ధర చెల్లించేలా చూడాలి.

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి

7

జిల్లాకు అత్యధిక నిధులు



ఆర్అండ్‌బీ శాఖ ద్వారా ఉమ్మడి నల్ల గొండ జిల్లాకు అత్యధికంగా నిధులు మంజూరు చేస్తు న్నాం. భవిష్యత్‌లోనూ అన్నిశాఖల ద్వారా ఉమ్మడి జిల్లా అభ్యు న్నతికి తోడ్పాడునందిస్తాం. సంగెం బ్రిడ్జికి రూ.45 కోట్ల నిధులు మంజూరు చేశాం. నల్లగొండ- మల్లేపల్లి, దేవరకొండ-డిండి రోడ్లను విస్తరించే పనులు చేపట్టాం. చిట్యాల-భువనగిరి-జగదేవ్‌పూర్ రోడ్డుని కూడా హ్యామ్ పద్ధతిలో చేపడుతున్నాం. జిల్లాకేంద్రంల కలెక్టరేట్ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని రూ.8కోట్లతో నిర్మించాం. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలి.

- రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అక్కడ ఆయనే పవర్‌ఫుల్

- నకిరేకల్ విద్యుత్ సబ్ డివిజన్‌లో హల్‌చల్
- నిబంధనలు హుష్‌కాకి
- బినామీ పేరిట కాంట్రాక్టులు
- విధులకు డుమ్మా కొట్టి జిల్లా స్టోర్స్‌లో నిత్యం హడావుడి



నల్లగొండ/నల్లగొండ టౌన్, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): నకిరేకల్ విద్యుత్ సబ్‌డివిజన్‌లో ఆ సార్ సూపర్‌పవర్‌గా వ్యవహరించడంతో పాటు జిల్లా విద్యు త్ శాఖలో అంతా తానై రాజ్యమేలుతున్నాడన్న ఆరోప ణలు వెలువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో రాజ కీయ పార్టీ, ఆ పార్టీలోని ప్రజాప్రతినిధి అండదండలు చూసుకొని ఈవిధంగా వ్యవహరిస్తున్నాడని కింది స్థాయి ఉద్యోగు లు గుసగుసలాడుకుంటున్నారు. నకి రేకల్ సబ్ డివిజన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం చేస్తున్న సదరు ఉద్యోగ సంఘం నాయకుడు శాఖపై పట్టు సాధించుకొని తనకు ఎదురు లేదు అన్న విధంగా ప్రవరిస్తున్నాడని సమాచారం. విద్యుత్‌శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగులు సొంతశాఖలోనే కాంట్రాక్ట్ పనులు చేయ డం నిషేధం. కానీ నకిరేకల్ నియోజకవర్గంలోని సదరు రాజకీయ పార్టీ బలంతో ఏకంగా తన కుటుం బ సభ్యుని పేరిట కాంట్రాక్టులు పొందడమే కాకుండా ఆ పనులు నాణ్యత లేకుండా చేస్తూ లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటు న్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికా రులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తెలుస్తుంది.

ముడుపులతో పోస్టు క్రియేషన్ ...

నకిరేకల్ నుంచి మాచర్లకు వెళ్లే జాతీయ రహదా రిపై ఉన్న (నకిరేకల్- నల్లగొండ రహదారిలో) ఓ చిన్నపాటి గ్రామంలో అవసరం లేకున్నా లైన్‌మెన్ పోస్టును క్రియేట్ చేయడానికి నకిరేకల్ సబ్ డివిజన్ లో సూపర్ పవర్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి రూ.2లక్షల ముడుపులు తీసుకొని ఓ పోస్టును క్రియేట్ చేయిం చారు. ఈ 2లక్షలలో డివిజన్ కార్యాలయంలో కింది నుంచి పైస్థాయి వరకు పంపకాలు చేసినట్లు తెలి సింది. వాస్తవానికి అయితే ఆ గ్రామంలో కేవలం 356 విద్యుత్ కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఈ గ్రామంలో జేఎల్ఎం లేదా ఏఎల్ఎంతోనే పనులు చేయించే అవ కాశం ఉన్నా ఆ లైన్‌మన్ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ గ్రామంలో కొత్త పోస్టును క్రియేట్ చేయడం గమనార్హం. దీంతో ఆ పోస్టు పొందిన వ్యక్తి తన వ్యక్తి గత వ్యాపారాలు చేసుకుంటూ శాఖలో మాత్రం పని చేయకుండా తిరుగుతున్నట్లు సమాచారం. వాస్తవ మైతే ఈ లైన్‌మన్ పోస్టును తిప్పర్తి, నల్లగొండ టౌన్ -3, చండూరు వంటి ప్రాంతాల్లో 6వేల సర్వీస్ కనె క్షన్లు ఉన్న చోట సర్వీసులను విభజించి అలాంటి చోట లైన్‌మన్‌లను నియమించాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా సదరు ఉన్నతాధికారి వ్యవహరి స్తున్నాడు. ఇకపోతే పోస్టు ఒక చోట విధులు మరో చోట పనిచేస్తున్న వివరాలు మరిన్ని వెలుగులోకి వచ్చాయి. ఇందులో ఆర్టిజన్లు అధికంగా ఉండగా ఓ జేఎల్ఎం కూడా ఉన్నాడు. కడపర్తిలో ఉద్యోగం చేయాల్సిన వ్యక్తి వల్లభాపురం, శాలిగౌరారంలో పనిచే యాల్సిన వ్యక్తి వల్లాలలో, కొండాపురం పనిచేయా ల్సిన వ్యక్తి అడ్లూర్‌లో కేతేపల్లిలో పనిచేయాల్సిన ఉద్యోగి కొండారంలో పనిచేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఈదులూరు పనిచేయాల్సిన ఉద్యోగి మనిమిద్దెలో, వల్లాలో పనిచేయాల్సిన వ్యక్తి కేతేప ల్లిలో అడ్లూర్‌లో పనిచేయాల్సిన వ్యక్తి పందెనపల్లిలో పనిచేస్తున్నారు. ఇక మనిమిద్దె పనిచేయాల్సిన వ్యక్తి కట్టంగూరు, కాసనగోడులో పనిచేయాల్సిన వ్యక్తి నకి రేకల్, ఆరెగూడెంలో పనిచేయాల్సిన వ్యక్తి చెరుకుప ల్లిలో పనిచేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదంతా పైస్థాయి అధికారులకు తెలిసే నడుస్తున్నట్లు ఆరోప ణలు వస్తున్నాయి.

నిత్యం జిల్లా స్టోర్స్‌లోనే హడావుడి

నకిరేకల్ నియోజకవర్గంలో ఆయన పనిచేయా ల్సిన లైన్ ఇన్‌స్పెక్టర్ పనులను పక్కన బెట్టి నిత్యం ప్రతీరోజు జిల్లా కేంద్రంలోని ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యా లయం పక్కన ఉన్న విద్యుత్ స్టోర్స్‌లో దర్శనమిస్తుం టాడు. ఏకంగా గేట్ పాస్‌ల వద్ద ఆయననే సంత కాలు చేసుకుంటూ ఆయనే స్టోర్స్ సామగ్రిని డ్రా చేసుకోవడం గమనార్హం. కుటుంబ సభ్యుని పేరిట కాంట్రాక్టులు పొంది వాటి ద్వారా సదరు ఇన్‌స్పెక్టర్ రూ.లక్ష లబ్ధి పొందడమే కాకుండా పైరవీలు సాగి స్తుండటం విశేషం. ప్రతీసారి బదిలీల సమయంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఇక స్టోర్స్ లోనైతే ఆయన ఆడిదే ఆట పాడిందే పాటగా మారింది. ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖకు సంబం ధించి నల్లగొండలో ఉన్న స్టోర్స్ కేంద్ర బిందువు. ఈ స్టోర్స్ నుంచే విద్యుత్ శాఖకు సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలు, ఇన్సులేటర్, కాసారాలు, జే వైర్ వంటి పరికరాలు సరఫరా చేస్తుంటారు. కోట్లు విలు వైన సామగ్రి ఉన్న జిల్లా స్టోర్స్‌లోకి శాఖలో పనిచే స్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ బినామీ కాంట్రాక్టర్ అవతార మెత్తి నిత్యం అందులోనే సంచరించడం పలు అను మానాలకు తావిస్తుంది.

ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు

నకిరేకల్ సబ్ డివిజన్ పరిధిలో వస్తున్న ఆరో పణలు ఇంకా తన దృష్టికి రాలేదు. ఎక్కడైనా అలాంటిది జరిగితే విచారణ జరిపించి తగు చర్య లు తీసుకుంటాం. పోస్టు క్రియేషన్‌లో పెద్ద ఎత్తు న డబ్బులు చేతులు మారాయనేది కొందరూ చేస్తున్న ఆరోపణలు మాత్రమే. ఈ విషయంలో పూర్తిస్థాయి నివేదికలు తెప్పించుకొని పరిశీ లిస్తాం. కొందరు సిబ్బంది ఇష్టానుసారంగా పర స్పరం ఒప్పందం మేరకు డ్యూటీలు మార్చుకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటాం.

- అన్నయ్య, డీఈ ఆపరేషన్స్ నల్లగొండ

14న తిరుమలగిరికి సీఎం రాక

కొత్తరేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమ సభ



నల్లగొండ, జూలై 2(ఆంధ్రజ్యోతిప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 14న తిరుమలగిరికి రానున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మరో ప్రతిష్ఠాత్మక పథకం ప్రారంభోత్సవానికి వేదిక కాబోతోంది. రేషన్‌కార్డుల ద్వారా నిరుపేద లకు ఉచితం గా సన్న బియ్యం ఇచ్చే పథకాన్ని ఇటీ వల సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు.తాజాగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగ తుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో నిర్వహించే బహిరంగసభ ద్వారా ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రకటిం చారు. ఈ నెల 14న తిరుమలగిరి పట్టణంలో నిర్వహించే ఈ బహిరంగస భకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు పదేళ్ల తర్వాత కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తుండడంతో ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున కొత్తరేషన్‌కార్డులు రాబోతున్నాయి.

13లోగా కొత్తరేషన్‌కార్డుల ఎంపిక పూర్తయ్యేలా..

కొత్తరేషన్‌కార్డులను ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి పంపిణీ చేయను న్న నేపథ్యంలో ఈనెల 13 లోపే కొత్తరేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశాలమేరకు పౌరసరఫరాలశాఖ, రెవ న్యూశాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. గతంలో మీసేవా ద్వారా వచ్చిన దరఖాస్తులు, ప్రజాపాలన దరఖాస్తులతోపాటు, ఇటీవల సేకరించిన దరఖాస్తులను అన్ని కోణాల్లో వడపోస్తున్నారు. క్షేత్ర స్థాయిల్లో ఇప్పటికే పరిశీలించారు. ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులు భారీగా రావడంతో ఆచితూచి ఎంపిక చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు..

- మిగతా 6వ పేజీలో...

ఎంజీయూలో విద్యార్థుల ఘర్షణ

నల్లగొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం అన్నెపర్తి శివారులోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో బుధవారం రాత్రి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మెస్‌లో లైన్‌లో నిలుచున్న సమయంలో నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసింది. వివరాల్లోకి వెళితే యూనివర్సిటీలోని హాస్టల్‌లో అయా విభాగాలకు సంబంధించిన 1000 మంది విద్యార్థులు ఉన్నారు. బుధవారం రాత్రి 8గంటల సమయంలో మెస్‌లో విద్యార్థులు భోజనం చేయడం కోసం లైన్లో నిలబడ్డ సమయంలో ఒక విద్యార్థి మధ్యలో రావటంతో ముందుగా లైన్‌లో నిలబడిన విద్యార్థి 'తమ్ముడు లైన్లో రాపో' అని సూచించాడు. తమ్ముడూ అంటావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సమీపంలోని విద్యార్థులతో ఘర్షణకుదిగాడు. దీంతో ఇంజనీరింగ్, ఇంటిగ్రేటెడ్ పీజీ విద్యార్థులు అర్ధగంట సేపు కొట్టుకున్నారు. యూనివర్సిటీలో గొడవ జరిగిందని తెలుసుకున్న నల్లగొండ రూరల్ పోలీసులు మెస్ వద్దకు వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గతంలో గొడ్డుకారం పెట్టారని విద్యార్థినులు ఆందోళనకు దిగినప్పటికీ మెస్‌లో పొరపాట్లను సరిదిద్దే విషయంలో యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా అప్పట్లో విద్యార్థుల మీదనే చర్యలు తీసుకున్నారు. అధికారుల నిర్లక్ష్యంవల్లే మెస్‌లో వివాదాలు అధికమవుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు.

నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు : ఎస్పీ

నల్లగొండ క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): నిబద్ధతతో పనిచేస్తేనే పోలీస్‌లకు గుర్తింపు ఉంటుందని ఎస్పీ శరత్‌చం ద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్‌శాఖలో విధులు నిర్వహి స్తున్న ఎస్ఐ విల్సన్, ఏఆర్ ఎస్ ఐ చందులాల్, హెడ్ కానిస్టే బుల్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ యాదయ్య, ఎల్‌జీ ఎస్ సత్యనారాయణలు పదవీ విరమణ పొందారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావే శంలో ఎస్పీ వారిని సత్కరించి వారు పోలీసుశాఖకు అందిం చిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పోలీస్‌శాఖ కత్తిమీద సాములాంటిదని, పోలీస్ శాఖలో పని చేసి పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. విరమణ పొందిన వారి సేవలు, అనుభవాలు పోలీస్‌శాఖకు చాలా అవసరమ న్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజ మని, విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలన్నారు. పదవీ విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఎలాంటి ఇబ్బందులు, సమ స్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనం తరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఏవో శ్రీనివా సులు, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు పాల్గొన్నారు.

సిబ్బంది భద్రత ఎంతో ముఖ్యం

- టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు

నల్లగొండటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రజలకు నిరంతరం సేవలందించే క్రమంలో విద్యుత్ సిబ్బంది ప్రాణాలు కూడా ముఖ్యమని టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని విద్యుత్ విశ్రాంతి భవనంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలని సూచించారు. వర్షాకాలంలో ఈదురుగాలులు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగిపడిన స్తంభా లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశంలో విద్యుత్‌శాఖ టెక్నికల్ డీఈ కృష్ణారావు, నల్లగొండ ఆపరేషన్స్ డీఈ అన్నయ్య, దేవరకొండ డీఈ సిహెచ్. విద్యాసాగర్, ఏడీఈ టెక్నికల్ నవీద్ అహ్మద్ పాల్గొన్నారు.

హామ్ విధానంలో రోడ్ల నిర్మాణం

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి



ఆర్అండ్‌బీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోమటిరెడ్డి, చిత్రంలో మంత్రి లక్ష్మణ్‌కుమార్, విప్ అయిలయ్య, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

నల్లగొండ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం లోని అన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రూ.1200 కోట్లతో హామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు వెల్లడించారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష అనంతరం ఆర్అండ్‌బీ ఎస్ఈ కార్యాల యాన్ని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హామ్ విధానంలో మండల కేంద్రాలనుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్ల నిర్మాణానికి గత కేబినెట్లో ఆమోదం పొందినట్లు చెప్పారు. ఇందులో కాంట్రాక్టర్ 40శాతం, బ్యాంకు ద్వారా 60శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మా ణాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. ఈ విషయంపై హైదరాబాద్‌లో ఆర్ అండ్‌బీ ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి రూ.3వేల కోట్లతో పనులకు టెండర్లు పిలువనున్నామని, మొదటి దశలో రూ.5190 కోట్లతో, రెండో దశలో రూ.7వేల కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ శాఖలో ఖాళీగా ఉన్న 150ఏఈల నియామకానికి టీజీఎస్‌ఎస్సీకి నివేదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలాత్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి, దేవరకొండ ఎమ్మెల్యేలు సామేలు, బాలునాయక్, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఆర్అండ్‌బీ ఎస్ఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వేలిముద్రలకు సెలవిక



- ఇక నుంచి ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీకి సన్నాహాలు
- పింఛన్‌దారులకు ప్రభుత్వం చేయూత
- ప్రత్యేక యాప్‌ను రూపొందించిన సెర్ప్

ప్రభుత్వం పేదలతోపాటు పలు చేతివృత్తిదారుల కు పింఛన్లను పంపిణీ చేస్తోంది. అయితే వయ స్సు మీద పడటంతో వృద్ధుల వేళ్లు మడతలు పడ తాయి. దీంతో వేళ్లపై ఉండే గీతలను ఫింగర్ ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. ఫలితంగా కొన్నేళ్లుగా చాలామంది వయో వృద్ధులు సకాలంలో పింఛన్లు పొందలేక తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. వేలి ముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో ఫించన్ చెల్లింపులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు మృతి చెందిన లబ్ధిదారుల పేర్లను తొల గించకుండా పింఛన్లు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణ లు వచ్చాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం పింఛన్ల పంపిణీపై కొత్త నిర్ణయాన్ని తీసుకుంటోంది.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

పింఛన్‌దారులకు మేలు చేకూరేలా చర్యలు చేప డుతోంది. జిల్లాలో మొత్తం 17 మండలాలు, 428 గ్రా మపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీల్లో మొత్తం 99,402 పింఛన్‌దారులు ఉన్నారు. అన్నిచోట్ల కూడా పింఛన్‌దారులకు స్కానర్ల సమస్య నెలకొంది. గ్రామ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నేషన్(ముఖ గుర్తింపు) ఆధారిత పింఛన్ పంపి ణీకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌కు రూపకల్పన చేసింది. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధి కారులకు తగిన శిక్షణను అందించి, పింఛన్లను వేలి ముద్రతో పనిలేకుండా ముఖాన్ని యాప్ గుర్తిస్తుంది. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పింఛన్లు పొందవచ్చు. మృతి చెందినవారు, వలస వెళ్లిన వారి పూర్తి వివ రాలు కూడా తెలిపిపోతుంది. వారి పింఛన్లు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదని ప్రభుత్వం యోచి స్తోంది. ఈ నెల నుంచే ముఖ ఆధారిత పింఛన్ పంపిణీ అమలుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

యాప్ అందుబాటులోకి వచ్చేలోపు శిక్షణ

ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ ఆధారిత పింఛన్ల పంపిణీపై కసరత్తు చేస్తుండటంతో, యాప్ పనితీరు పై మొదటగా ఉన్నతాధికారులకు శిక్షణను పూర్తిచే సింది. జిల్లాస్థాయిలో డీఆర్‌డీఏ, మునిసిపల్...

- మిగతా 7వ పేజీలో...

వేలిముద్రలను గుర్తించని స్కానర్లు

పింఛన్ల పంపిణీలో చాలా మందికి సమస్యలు ఎదురవుతున్నాయి. జిల్లాలో చేయూత పథకం కింద వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కల్లుగీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మి కులు మొత్తం 99,402మంది లబ్ధిదారులు పింఛ న్లు పొందుతున్నారు. వృద్ధుల వేలిముద్రలు ఫింగ ర్‌ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో వృద్ధులు పింఛన్లు పొందేం దుకు నాలుగైదు సార్లు స్కాన్ చేయాల్సి వస్తుంది. ఒకరోజు వేలిముద్రలు స్కాన్ కానిపక్షంలో మరో రోజు కూడా గ్రామపంచాయతీ, మునిసిపాలిటీల్లో పింఛన్ల పంపిణీ కేంద్రానికి రావాల్సి వస్తుంది. దీనికి తోడు పింఛన్‌పంపిణీ చేసేవారికి కూడా ఒక్కో లబ్ధిదారుని నాలుగైసార్లు స్కాన్ చేయడం తో సమయం కూడా చాలా పడుతోంది. ఈ నేప థ్యంలో ప్రభుత్వం తీసుకున్న ముఖ ఆధారిత పింఛన్‌తో లబ్ధిదారులతోపాటు పింఛన్లు పంపిణీ చేసే సిబ్బందికి కూడా తిప్పలు తప్పనున్నాయి.

మేలుకోకుంటే ముప్పే

ప్రజారోగ్యాన్ని, పర్యావరణ సమతుల్య తను దెబ్బతిస్తూ ప్లాస్టిక్ భూతం రోజురోజుకు కమ్మేస్తోంది. అవసరం ఏదైనా, అనవసరంగా ప్లాస్టిక్ సంచులను వాడేస్తున్నారు. విచ్చలవిడిగా వినియోగం జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. నిషేధం ఉన్నా ఆచరణలో పెట్టడం లేదు. తాత్కాలికంగా దాడులు, నామమాత్రపు జరిమానాలతో చేతులు దులుపుకుటున్నారు. దీంతో ఎవరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం లేదు. కొన్నిచోట్ల స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నా ఆశించిన మేర ఫలితాలు రావడం లేదు. ప్లాస్టిక్ అనర్థాలపై మేలుకోకుంటే భవిష్యత్‌కు ముప్పు తప్పదని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

- అరకొర దాడులు, నామమాత్రపు జరిమానాలు
- తడి, పొడి చెత్త కలిపి ప్లాస్టిక్ కవర్లలో ఇస్తున్న ప్రజలు
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం
- ప్లాస్టిక్ అనర్థాలపై స్వచ్ఛంద సంస్థల కృషి



(ఆంధ్రజ్యోతి- మిర్యాలగూడ టౌన్ / దేవరకొండ /ఆలేరు, మోత్కూరు/చౌటుప్పల్ టౌన్/ సూర్యాపేట టౌన్/ తిరుమలగిరి)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునిసిపాలిటీల్లో ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గడం లేదు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే ప్రతి రోజూ 210 టన్నుల వ్యర్థాలు వెలువడుతుండగా అందులో మిర్యాలగూడలో 52 టన్నుల వ్యర్థాలు ఉంటున్నాయి. దేవరకొండలో అధికారులు అవగాహన కల్పిస్తున్నా ఫలితం కనిపించడంలేదు. చెత్త వేర్వేరుగా ఇచ్చేందుకు ఇచ్చిన బుట్టలను వినియోగించడం లేదు. ప్లాస్టిక్ కవర్లలోనే అంతా కలిపి పారిశుధ్య సిబ్బందికి అందిస్తున్నారు. చాలాచోట్ల 100 రోజుల ప్రణాళికలో భాగంగా తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. దేవరకొండలో మునిసిపల్, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేసి రెండు దుకాణాలకు రూ.5వేల చొప్పున రూ.10వేల జరిమానాలు విధించారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ప్రచారానికే పరిమితమైంది. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరులో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారు. మొక్కుబడిగా ఇద్దరు వ్యాపారులకు రూ.1000 చొప్పున జరిమానా విధించారు. డీఆర్‌సీసీ సెంటర్ లేకపోవడంతో వ్యర్థాల రీసైక్లింగ్ జరగడం లేదు. మోత్కూరులో 2022లో కొన్ని నెలల పాటు ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువుల వాడకంపై కొంత అజమాయిషీ కనిపించింది. ప్లాస్టిక్ కవర్లు,క్యారీ బ్యాగులు విక్రయించినా, వాటిని విని యోగించినా జరిమానాలు విధించారు. ఆ తర్వాత షరా మామూలైంది. రీసైక్లింగ్ యూనిట్ లేకపోవడంతో వ్యర్థాలనూ కాల్చేస్తున్నారు. ప్రతినెలా టన్ను ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ జరుగుతుందని మునిసిపల్ సిబ్బంది తెలిపారు.


మోత్కూరు పట్టణం గుండా చెరువులోకి వెళ్తున్న బృందావన్ కాల్వలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

తొలిరోజు జరిమానా.. ఆ తర్వాత...

మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా 2019 నుంచే స్వచ్ఛతా హిత సేవా కింద యాదాద్రిభువనగిరి జిల్లాలోని ఆరు మునిసిపాలిటీల్లో ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం అమల్లోకి వచ్చింది. తొలిరోజూనే ప్లాస్టిక్ కవర్‌లో పూలదండలు తెచ్చిన చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయం అటెండర్ భిక్షపతికి రూ.500 జరిమానా విధించారు. పట్టణంలో ప్లాస్టిక్ సంచులను వాడుతున్న 100కు పైగా వ్యాపారులపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. అయినా ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిరోధించలేకపోయారు.

- సూర్యాపేట జిల్లాకేంద్రంలో ప్రతిరోజూ 500కిలోల ప్లాస్టిక్‌వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది సేకరిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల అవగాహన కార్యక్రమాలు, ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్రజల్లో పెరిగిన చైతన్యంతో 20శాతం ప్లాస్టిక్ వినియోగం తగ్గింది. ఈ ఏడాది 18 దుకాణాల్లో తనిఖీలు చేసి రూ.20వేల వరకు జరిమానా విధించారు. 150 కిలోల ప్లాస్టిక్‌ను వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

అనారోగ్యాలకు ఆలవాలం

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్ టౌన్)

ప్లాస్టిక్ వస్తువులు ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయి. పలు రసాయనాల మిశ్రమంతో ప్లాస్టిక్ సంచులు తయారవుతాయి. ఈ సంచులకు ఉపయోగించే రంగులు, పిగ్‌మెంట్‌లు, పారిశ్రామిక ఎజోడైల్‌లలో క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు పరిశోధకలు గుర్తించారు. ఇలాంటి సంచుల్లో ఆహార పదార్థాలు తీసుకువెళ్లినప్పుడు కలుషితమై, ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి. కాడ్మియం, సీసం వంటి విషపూరిత ధాతువులు ప్లాస్టిక్ సంచుల తయారీలో వాడుతుంటారు. ఈ పదార్థాలు స్రవించి ఆహారపదార్థాలను కలుషితం చేసి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

కాడ్మియం తక్కువ మోతాదులో స్రవించినపుడు వాంతులు కలుగుతాయి. గుండె పెద్దదిగా మారడానికి కాడ్మియం దోహదం చేస్తుంది. సీసం ధాతువులతో మెదడులోని టిష్యూలు క్షీణించిపోతాయి. దీంతో మనిషి ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడిపోతుంది.

ప్రత్యామ్నాయాలున్నాయ్



- ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార సంచులు, కాగితంతో తయారుచేసిన సంచులను వినియోగించాలి. వస్త్రం(బట్ట)తో కుట్టిన సంచులు అన్ని విధాలా శ్రేయస్కరం.
- బంగాళదుంపలతో తయారుచేసిన క్యారీ బ్యాగ్‌లు, స్పూన్‌లు, ప్లేట్స్, పిల్లల ఆట వస్తువులను ప్రోత్సహించాలి.
- కొన్ని ప్రాంతాల్లో మాంసం విక్రయదారులు టిఫిన్ బాక్స్ తెచ్చుకున్నవారికి రాయితీలు ఇస్తున్నారు. అదేవిధంగా కొన్ని నిత్యావసరాల దుకాణాల్లో జనపనార, బట్ట సంచులను కొనుగోలుదారులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఇలాంటి చర్యలతో కొంత ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గడంతో పాటు వినియోగదారులలో చైతన్యం వచ్చే అవకాశం ఉంటుంది.

వ్యర్థాలతో వస్తువుల తయారీ

పట్టణంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి వస్తువులను తయారుచేస్తున్నారు. ప్లాస్టిక్ ఇటుకలను, మ్యాట్‌లను, టైల్స్‌ను తయారుచేస్తున్నారు. ఇటుకలు కిలోకు రూ.28, ఆక్యూపెంచర్‌లా ఉపయోగపడే ప్లాస్టిక్ మ్యాట్‌లను రూ.100కు ఒకటి చొప్పున విక్రయిస్తున్నారు.

గ్రీన్‌క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో

సూర్యాపేటలో గ్రీన్ క్లబ్‌ట్రస్ట్ సభ్యులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా క్లాత్ సంచులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ప్రజలకు ప్లాస్టిక్ సంచులను నివారించాలని కోరుతున్నారు.

- తిరుమలగిరిలో ప్లాస్టిక్ వినియోగంపై నామమాత్రంగా అవగాహన కల్పిస్తున్నారు. తడి, పొడి చెత్త సేకరణలోనూ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో ప్రజలు వ్యర్థాలను కలిపిఇస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ రీసోర్స్ సెంటర్ ఉన్నా ఇంతవరకూ ప్రారంభించలేదు. కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో కేంద్ర నిరుపయోగంగా మారింది. దీంతో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి.

అలుపెరుగని ప్రచారం చేస్తున్నాం


జ్యూట్ బ్యాగులు పంచుతున్న మన మిర్యాలగూడ గ్రూపు అడ్మిన్ మన్నెం శ్రీధర్‌రెడ్డి

ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలపై అలుపెరగని విధంగా ప్రచారం చేస్తున్నాం. విద్యార్థుల నుంచి సీనియర్ సిటీజన్ల వరకూ అన్నివర్గాలనూ కలిసి అవగాహన కల్పిస్తున్నాం. మన మిర్యాలగూడ సామాజిక మాధ్యమ గ్రూపు ద్వారా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నాం. జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్నాం. మటన్, చికెన్ దుకాణాలకు టిఫిన్ బాక్సులతో వచ్చే మాంసప్రియులకు బహుమతులు అందజేశాం. అయినా తీరు మారడం లేదు. ఉత్పత్తి వద్దనే అడ్డుకుంటేనే ఫలితాలను సాధించగలం.

మన్నెం శ్రీధర్‌రెడ్డి, సోషల్ వర్కర్, మిర్యాలగూడ.

ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరం



నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో ఆరోగ్యంతో పాటు పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్‌తో తలెత్తే అనర్థాలను కొన్నేళ్లుగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. జిల్లాలో అనేక ప్రాంతాల్లో జనపనార, బట్ట సంచులను ప్రజలకు ఉచితంగా అందజేశాం. ప్రజలలో వచ్చే అవగాహనతోనే ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని నిరోధించే అవకాశం ఉంటుంది.

అవ్వారి గోవర్థన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు , చౌటుప్పల్

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధంపై కఠినచర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రతీఒక్కరు బయటకు వెళ్లేప్పుడు విధిగా జ్యూట్ బ్యాగులను వెంట తీసుకెళ్లాలి. భవిష్యత్ తరాల జీవితాలు మన చేతుల్లోనే ఉన్నాయి. గ్రీన్‌క్లబ్ నుంచి అవగాహన కల్పిస్తున్నాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం.

ముప్పారపు నరేందర్, గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు, సూర్యాపేట


ఉద్యమంలో భాగస్వాములమవుతాం

ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు అయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆంధ్రజ్యోతి సర్వేలో వెల్లడైంది. ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని 100 మంది నుంచి వివిధ అంశాలపై అభిప్రాయాలను సేకరించగా ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంలో 75 మంది భాగస్వాములం అవుతామనగా, 20 మంది ఆలోచిస్తామన్నారు. అదేవిధంగా వాడిన బాటిల్‌ను తిరిగి వాడతారా అన్న ప్రశ్నకు 50 మంది అవునని, 45 మంది వినియోగించమని, ఐదుగురు ఆలోచిస్తామన్నారు. ఇటీవల ప్లాస్టిక్ కవర్ల వినియోగం పెరిగిందని 80 మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. 18 మంది వినియోగించని వారు ఉన్నట్లు తేలింది.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట టౌన్)



ప్రతీ అంశంపై 100 మంది అభిప్రాయం మేరకు..



ప్రత్యేక దృష్టి సారించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. 2024 జూలైలో అధికారులతో కలిసి పట్టణంలో పర్యటించి ప్లాస్టిక్ సంచుల వినియోగంతో జరిగే అనర్థాలను ప్రజలకు, వ్యాపారులకు వివరించారు. పట్టణంలో పలుచోట్ల పర్యటించి ప్లాస్టిక్ వ్యర్థాలను గమనించారు. వ్యాపారుల వద్ద సరుకును విక్రయించేందుకు సమయమిచ్చి గాంధీ జయంతి(అక్టోబరు 2) నుంచి పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని ప్రజలను కోరారు. వ్యాపారులకు సూచనలు చేశారు.



వ్యాపారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్(ఫైల్)

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నార్కట్‌పల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమైంది. ఈ సంఘటనకు సంబంధించి సీఐ నాగరాజు తెలిపినవివరాలిలా ఉన్నాయి. నార్కట్‌పల్లి మండలంలోని ఏపీలింగోటం నుంచి పరడకు వెళ్లేదారి శివారులోని గుట్టపై ఓ చెట్టుకు ఓ వ్యక్తి మృతదేహం వేలాడుతుండగా గమనించిన గ్రామస్థులు పోలీసులకు తెలియపర్చారు. సిబ్బందితో ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. వ్యక్తి బలవన్మరణానికి పాల్పడి కూడా 25 రోజులు దాటి ఉండొచ్చని, ఎముకలు తేలి కేవలం అస్థిపంజరం మాత్రమే మిగిలిందన్నారు. ఒంటిపై నల్ల టీ షర్టు, ప్యాంట్ వేసుకున్నాడని నోటి దంతాలను పరిశీలిస్తే మృతునికి తంబాకు వేసే అలవాటున్న దాన్ని బట్టి స్థానికుడు కాకపోవచ్చని బిహార్ ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నామని సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని సీఐ వివరించారు.

దొంగపై కేసు నమోదు

మోత్కూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు బస్టాండులో ప్రయాణికురాలి బ్యాగ్‌కొట్టేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం అడ్డగూడూరు మండలం ఆజీంపేట గ్రామానికి చెందిన ఓ మహిళా ప్రయాణికురాలు కుమార్తెతో కలిసి నల్లగొండకు వెళ్లేందుకు మోత్కూరు బస్టాండుకు వచ్చింది. కుమార్తె వద్ద బ్యాగు ఉంచి ఆమె పండ్లు తెచ్చేందుకు వెళ్లివచ్చే సరికి కుమార్తె వద్ద బ్యాగు కనిపించలేదు. ఎవరో కొట్టేశారని ఏడుస్తుండగా అక్కడి క్యాంటిన్ యజమాని కందుల విక్రాంత్ బస్‌లోకి ఎక్కి ఓ వ్యక్తి వద్ద బ్యాగ్ తనఖీ చేయగా లభించింది. వెంటనే తడిని పోలీసులకు అప్పగించారు. అత్యవసర పనిఉండటంతో ఆ ప్రయాణికురాలు వెళ్లిపోయింది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు దొంగను విచారించగా నల్లగొండ విద్యానగర్‌కు చెందిన కట్ట ఉపేందర్‌గా తెలిపాడని, కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు

మోత్కూరు పోలీసులు మతిస్థిమితం లేని ఓ వ్యక్తిని వృద్ధాశ్రమంలో చేర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. కొద్దిరోజులుగా మోత్కూరు చుట్టుపక్కల తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిని పెట్రోలింగ్ చేస్తున్న కానిస్టేబుల్ పొట్టబత్తిని రామనర్సింహ గమనించి హెడ్‌కానిస్టేబుల్ నర్సింహకు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచన మేరకు కడవెండి సీతారాంపురంలోని వృద్ధాశ్రమంలో అతడిని చేర్పించారు. మతిస్థిమితం లేని వృద్ధుడికి భోజనం పెట్టించి, కొత్త బట్టలు ఇప్పించి ఆశ్రమంలో చేర్పించిన పోలీసులను పలువురు అభినందించారు.

ఆస్తి రిజిస్ట్రేషన్ చేయడం లేదని తండ్రి హతం

మోతె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పంచేందుకు ఒప్పంద పత్రాలు రాసుకున్నా తన పేరిట రిజిస్ట్రేషన్ చేయకుండా జాప్యం చేస్తున్నాడనే ఆగ్రహంతో కుమారుడు తండ్రిని హతమార్చాడు. బుధవారం సూర్యాపేట జిల్లా మోతె మండలం విభాలపురం ఆవాస గ్రామం నాగయ్యగూడెంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాగయ్యగూడేనికి చెందిన నిమ్మరబోయిన వెంకన్న అలియాస్ పొట్టి(60)కి గ్రామంలో 4.29ఎకరాల భూమి ఉంది. వెంకన్నకు ఇద్దరు కుమారులు గంగయ్య, ఉప్పయ్య, కుమార్తె స్వరూప ఉన్నారు. ఈ భూమిలో 29కుంటలు కుమార్తెకు, ఎకరం తండ్రి వెంకన్నకు, మిగిలిన మూడు ఎకరాలు ఇద్దరు కుమారులు చెరి సగం పంచుకునేట్లు నాలుగేళ్ల క్రితం పెద్ద మనుషులు సమక్షంలో ఒప్పంద పత్రాలు రాసుకున్నారు. వెంకన్న చిన్న కుమారుడితో కలిసి ఉంటుండగా, పెద్ద కుమారుడు గంగయ్య అదే గ్రామంలో వేరుగా ఉంటున్నాడు. తన వాటాకు వచ్చిన ఎకరం పొలాన్ని విభలాపురం గ్రామానికి చెందిన మైనంపాటి రంగారెడ్డికి వెంకన్న విక్రయించాడు. తను విక్రయించిన ఎకరం పొలాన్ని రంగారెడ్డికి గత నెల 28వ తేదీన వెంకన్న రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు కుమార్తెకు అనుకున్న 29కుంటల భూమిని అదే రోజు వెంకన్న రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం పెద్ద కుమారుడికి తండ్రి చెప్పలేదు. ఆ తర్వాతి రోజు రిజిస్ట్రేషన్ జరిగిన విషయం తెలుసుకున్న పెద్ద కుమారుడు గంగయ్య తనవాటా భూమి తనకు రిజిస్ట్రేషన్ చేయాలని పెద్ద మనుషుల ద్వారా తండ్రిని అడిగించాడు. ఈ నెల ఒకటో తేదీన రిజిస్ట్రేషన్ చేస్తానని తండ్రి హామీ ఇచ్చాడు. ఆ రోజు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో తండ్రి, కుమారుడి మధ్య ఘర్షణ జరిగింది. తన వాటా భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని పెద్ద కుమారుడు గంగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలని పోలీసులు గంగయ్యకు సూచించారు.


కుమారుడి దాడిలో తీవ్రంగా గాయపడిన తండ్రి వెంకన్న


వెంకన్న(ఫైల్‌ఫొటో)

దారి కాచి తండ్రిపై గొడ్డలితో దాడి

తండ్రి వెంకన్న బుధవారం మోతె మండల కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి మామిళ్లగూడెం నుంచి విభలాపురం వస్తుండగా కుమారుడు గంగయ్య విభలాపురం గ్రామ శివారులో ఉన్న వాగు వద్ద గొడ్డలితో తండ్రి తలపై వెనుక నుంచి దాడిచేశాడు. వెంటనే తండ్రి మోపెడ్ నుంచి కిందపడగా గంగయ్య అక్కడినుంచి పరారయ్యాడు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి 108 అంబులెన్సులో సూర్యాపేటకు తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. వెంకన్న భార్య మీనమ్మ రెండునెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. మృతుడి కుమార్తె స్వరూప ఫిర్యాదు మేరకు గంగయ్యపై హత్యాయత్నం కేసు పోలీసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మునగాల సీఐ ఆధ్వర్యంలో మునగాల, నడిగూడెం, మోతె ఎస్ఐలు గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

నడుచుకుంటూ వెళ్తుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రవికుమార్

చిట్యాల రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు వెలిమినేడు శివారులోని మద్రాస్ ఫిల్టర్ కాఫీ దుకాణం ఎదురుగా రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న హిండీస్ రసాయన కంపెనీ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ అస్సాం రాష్ట్రానికి చెందిన జింటు దత్త(31)ను ఢీకొట్టింది. ఈ ఘటనలో జింటు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు. జింటు సోదరుడు దత్తు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇదిలాఉండగా మృతుడిని ఢీకొట్టిన కారును మరో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

గుండెపోటుతో పార్ట్‌టైం స్వీపర్..


సిగ స్వామి(ఫైల్)

నార్కట్‌పల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో విధుల్లో ఉండగానే గుండెపోటుతో పార్ట్ టైం స్వీపర్ మృతిచెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చిన్ననారాయణపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా తెలిసిన వివరాలిలా ఉన్నాయి. చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన సిగ స్వామి(51) ఇదే గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పార్ట్‌టైం స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం 11గంటల సమయంలో బెంచీపై కూర్చున్న స్వామి ఉన్నట్టుండి కింద పడిపోవడంతో గమనించిన ఉపాధ్యాయురాలు పద్మ మరొకరి సాయంతో కూర్చోబెట్టింది. ఈ విషయాన్ని అతడి కుటుంబసభ్యులకు సమాచారం అందించింది. పాఠశాలకు వచ్చిన కుమారుడు స్వామిని వెంటనే నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. మృతుడు స్వామికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

కోదాడ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉదయం నడకకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని ఉత్తమ్‌పద్మావతినగర్ కాలనీ సర్వీస్‌రోడ్డు వద్ద బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎంఎస్ కళాశాల వెనుక ఉంటున్న షేక్ సల్మాన్(23) బట్టల దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. ఉదయం వాకింగ్ చేసేందుకు కట్టకమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వైపు వెళ్తూ ఉత్తమ్‌పద్మావతీనగర్ సర్వీస్‌రోడ్డు వద్ద రోడ్డు కింద ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌పై కాలుజారి పడ్డాడు. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై సల్మాన్ తండ్రి జానీమియా ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

14న తిరుమలగిరికి సీఎం రాక

(5వ పేజీ తరువాయి)

ఇప్పటివరకు నల్లగొండ జిల్లాలో 51వేల దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 46వేలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 34,316 దరఖాస్తులకు సంబంధించి వెరిఫికేషన్ పూర్తిచేశారు. ఇంకా దాదాపు లక్ష వరకు దరఖాస్తులు పరిశీలించాల్సి ఉంది. వీటన్నింటినీ పరిశీలించి 13వ తేదీలోపు కొత్త కార్డుల జాబితా విడుదల చేయాలని అధికారులు పనిచేస్తున్నారు.

నిధులు రాబట్టేందుకు ఎమ్మెల్యే యత్నాలు

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలో పలు పథకాలు, ప్రాజెక్టులకు సంబంధించి నిధులు రాబట్టేందుకు హామీలు పొందేందుకు ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధానంగా మూసీ కాల్వల పెండింగ్ పనులు, రాచకాల్వ, దేవాదుల చివరి దశ కాల్వల పనులు, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలు, కేతిరెడ్డి కాల్వకు నిధుల కోసం ఎమ్మెల్యే ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలతోపాటు, ఏటీసీ,స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు సీఎం నుంచి హామీ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటితోపాటు ఎత్తిపోతల పథకాలు, రోడ్ల నిర్మాణాలకు నిధులు సాధించేందుకు ఈ సభనుంచి హామీ పొందుతారని కాంగ్రెస్ క్యాడర్‌లో చర్చ సాగుతోంది.

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి

(5వ పేజీ తరువాయి)

రుణమాఫీ, రైతుభరోసా వంటి ప్రతిష్ఠాత్మక పథకాలను అమలు చేస్తున్నామని, ధాన్యానికి బోనస్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ పథకాలు వేగవంతంగా పూర్తిచేయడానికి అధికారయంత్రాంగం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి రైతులకు ఇబ్బందిలేకుండా ప్రజాప్రతినిధులు సూచించిన ప్రకారం తక్షణమే అంచనా వేసి సీఎండీకి నివేదిస్తే, తాము ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా సమస్యలపై ఇకపై నెలకు రెండుసార్లు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నేనావత్ బాలూనాయక్, వేముల వీరేశం, మందుల సామేల్, కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్లు ఇలా త్రిపాఠి, హనుమంతరావు, తేజస్‌నంద్లాల్ పవార్, డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్రపవార్, మూడు జిల్లాల అన్ని శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

బావిలో పడిన ఆవును రక్షించిన పోలీసులు

నల్లగొండ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బావిలో పడిన ఆవును నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసులు రక్షించారు. సీఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఎఫ్‌వో బృందం రిస్క్ ఆపరేషన్ నిర్వహించింది. బుధవారం ఉదయం పట్టణంలోని బొట్టుగూడ ప్రాంతంలో విటల్ ఆసుపత్రి పక్కన ఉన్న పాతబావిలో ఓ ఆవు జారి పడింది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో రావడాన్ని గమనించిన వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి వెంటనే స్పందించారు. సీఐ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది, ఎస్ఎఫ్‌వో సత్యనారాయణరెడ్డి ప్రత్యేక బృందంతో కలిసి ఆవును రక్షించారు. ఎక్స్‌కవేటర్ సాయంతో ఆవుకు తాళ్లు కట్టి జాగ్రత్తగా బయటకు తీసి సురక్షిత ప్రదేశానికి తరలించారు.


బావిలో పడిన ఆవును తీసేందుకు ప్రయత్నిస్తున్న ఎస్ఎఫ్‌వో సిబ్బంది, పోలీసులు, తాళ్ల సహాయంతో బయటకు తీసిన ఆవు

ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

● నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్

నల్లగొండ, జూలై 2(ఆంధ్రజ్యోతిప్రతినిధి): రాబోయే మూడున్నరేళ్లలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మకమైన ఎస్ఎల్‌బీసీ సొరంగ పనుల పునరుద్ధరణ నిమిత్తం త్వరలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రో మ్యాగ్నటిక్ రాడార్ సర్వే నిర్వహిస్తామన్నారు. ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతికతతో, టన్నెల్స్ నిర్మాణంలో అనుభవజ్ఞులైన రిటైర్డ్ జనరల్ హర్పాల్‌సింగ్, టన్నెల్స్ ఎక్స్‌పర్ట్ పరీక్షిత్ బెహరా పర్యవేక్షణలో టన్నెల్ పనులు త్వరలో పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధానమైన భూసేకరణలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆర్డీవోలు నిరంతరం నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ వేగవంతంగా పూర్తిచేయిస్తేనే పథకాలుపూర్తవుతాయన్నారు. అటవీశాఖ అనుమతుల విషయంలోనూ కలెక్టర్లు ప్రత్యేకచొరవ తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. క్షేత్రస్థాయిలో భూసేకరణ సమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు తనచుట్టూ, సెక్రటేరియట్ చుట్టూ తిరిగితే ప్రయోజనం ఉండదని చెప్పారు. బ్రాహ్మణవెల్లంల పెండింగ్ బిల్లుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఏఎమ్మార్పీహైలెవల్ కెనాల్ ఆధునికీకరణకు రూ.400కోట్లు మంజూరు చేశామని, త్వరలో టెండర్లు మొదలవుతాయని మంత్రి తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి డిండి ప్రాజెక్టు గురించి, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల గురించి వింటున్నానని, ఇప్పటివరకు గత ప్రభుత్వాలు వాటిని పట్టించుకోలేదని, డిండి లిఫ్టుకు వాటర్‌సోర్స్ లేదన్నారు. తాను మంత్రి అయ్యాకే రూ.1800 కోట్లు మంజూరు చేసి, ఏదుల నుంచి వాటర్‌సోర్స్‌ని మంజూరు చేశామని, ఈ పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నెల్లికల్లు ఎత్తిపోతల మొదటిదశను వేగంగా పూర్తిచేయాలి

నెల్లికల్ ఎత్తిపోతల పథకం మొదటి దశను వీలైనంత వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో అధికారులు మానవీయ దృక్పథంలో వ్యవహరించి, వాస్తవ మార్కెట్ ధరకు అనుగుణంగా ధర చెల్లించేలా చూడాలని సూచించారు. అయిటిపాముల ఎత్తిపోతలపథకం, దున్నపోతులగండి ఎత్తిపోతల పథకం, ఇంకా మూసీకాల్వల పనులను వీలైనంత వేగంగా పూర్తిచేయిస్తామని, ఈ పనులకు రైతులను ఒప్పించి భూసేకరణ వేగంగా పూర్తయ్యేలా చూడడంతో పాటు, ఒక పంట హాలిడేకు రైతులను ఎమ్మెల్యేలు ఒప్పిస్తే ఆరునెలల్లో పనులు పూర్తిచేయిస్తామని మంత్రి సూచించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే ప్రతిపాదిస్తోన్న కేతిరెడ్డి కాల్వ, రాచకాల్వ, రుద్రంచెరువు రిజర్వాయర్ పనులపై తనకు సత్వరమే ప్రతిపాదనలు అందించాలని సూచించారు. గంధమళ్ల రిజర్వాయర్, బస్వాపూర్‌రిజర్వాయర్ల పూర్తికి, ఆర్అండ్ఆర్ కేంద్రాల నిర్మాణాలకు వేగవంతంగా పూర్తిచేయిస్తామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి నీరందించే దేవాదుల చివరిదశ ప్యాకేజీ -6 పనులకు రివైజ్డ్ ప్రతిపాదనల కోసం ఈనెల 4న హైలెవల్ స్టాండింగ్ కమిటీ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో ఆమోదం లభిస్తుందని ఆశిస్తున్నానని, అదేవిధంగా క్యాబినెట్ ఆమోదంతో ఈ పనులు చేపడతామనే విశ్వాసముందన్నారు. ఈ నెల 14న సీఎం పాల్గొనే బహిరంగసభలో ఈ ప్యాకేజీ పనులను ప్రకటించే అవకాశముందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వందశాతం అర్హులకే అందేలా చూడాలన్నారు. అనర్హులకు అందిస్తే ప్రభుత్వం ప్రతిష్ట దెబ్బతింటుందని మంత్రి ఉత్తమ్ అధికారులకు సూచించారు. తాను ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా గెలిచిన వ్యక్తిగా ఈ సూచన చేస్తున్నానని, తాము ప్రభుత్వం నుంచి ఏ పథకం అమలుచేసినా క్షేత్రస్థాయిలో వాటిని పకడ్బందీగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. పారదర్శకంగా, నిజాయితీగా లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వందశాతం తాము అందరికీ మేలు చేయలేకపోవచ్చని, కానీ అనర్హులకు పథకాలు అందించకూడదని మంత్రి సూచించారు.

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై మంత్రి వెంకటరెడ్డి కీలక సూచనలు

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ఇవ్వడంలో విద్యుత్ అధికారులు జాప్యం చేస్తున్నారని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లాలో పరిస్థితి ఏమిటని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యుత్ ఎస్ఈని ప్రశ్నించారు. జిల్లాలో 14వేల కనెక్షన్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులున్నాయని, కేబుల్, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కొరత ఉందని, వీటి కోసం తాము సీఎండీకి ప్రపాదనలు పంపినట్లు ఎస్ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మంత్రి జోక్యం చేసుకొని ఏ సామాగ్రి ఎంత అవసరమో ప్రతిపాదనలను సీఎండీకి పంపి, తనకు నోట్ పెడితే ఉన్నతాధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తామన్నారు.

ఆర్అండ్‌బీ ద్వారా ఉమ్మడి జిల్లాకు అత్యధిక నిధులు : మంత్రి కోమటిరెడ్డి



ఆర్అండ్‌బీ శాఖ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అత్యధికంగా నిధులు మంజూరు చేస్తున్నామని , భవిష్యత్‌లోనూ అన్నిశాఖల ద్వారా ఉమ్మడి జిల్లా అభ్యున్నతికి తోడ్పాడునందిస్తామని రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సంగెం బ్రిడ్జికి రూ.45 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. నల్లగొండ- మల్లేపల్లి, దేవరకొండ-డిండి రోడ్లను విస్తరించే పనులు చేపట్టామని , చిట్యాల-భువనగిరి- జగదల్‌పూర్ రోడ్డుని కూడా హ్యామ్ పద్ధతిలో చేపడుతున్నామని వెల్లడించారు. నల్లగొండ జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని రూ.8కోట్లతో నిర్మించామని ఆరు నెలల్లో పూర్తిచేస్తామని వెల్లడించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు. ప్రాథమిక విద్య, ప్రాథమికవైద్యం కీలకమైనవని, వీటిని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ త్వరలో పూర్తవుతాయనితెలిపారు. ఎస్డీఎఫ్ కింద నిధుల మంజూరుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి టోకెన్లు మంజూరు చేయించుకొని తనకు తెలియజేస్తే బిల్లులు చేస్తామని ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.

పవర్ పాయింట్ ప్రజెంటేషన్

సమావేశం ప్రారంభానికి ముందు నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, హనుమంతరావు, తేజస్ నందలాల్ పవార్ తమ జిల్లాల సామాజిక స్థితితో పాటు, ఇక్కడ అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ శాఖల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వ్యవసాయశాఖపై జిల్లా వ్యవసాయాధికారులు తమ నివేదిక సమర్పించారు.

ఎత్తిపోతల పథకాలను వేగంగా చేపట్టాలి: ఎమ్మెల్యే బాలూనాయక్



దేవరకొండ నియోజకవర్గంలోని అంబాభవానీ, చిత్రియాల్ ఎత్తిపోతల పథకాలతో పాటు పెండ్లిపాకల ఎత్తుపెంపు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ కోరారు.

ఫార్మా కంపెనీలకు అనమతులు ఇవ్వొద్దు: ఎమ్మెల్సీ సత్యం



మునుగోడు నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వొద్దని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. అదేవిధంగా శివన్నగూడెం రిజర్వాయర్ భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాచకొండ రిజర్వాయర్ ప్రతిపాదనలు పరిశీలించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు.

మూసీ కాల్వలకు నిధులు ఇవ్వాలి : ఎమ్మెల్యే సామేల్



తుంగతుర్తి నియోజకవర్గానికి నీరందించే రాచకాల్వకు ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. రుద్రంచెరువుని రిజర్వాయర్‌గా మార్చాలన్నారు. కేతిరెడ్డి కాల్వకు నిధులివ్వాలని నియోజకవర్గంలో రూ.40కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను కాంట్రాక్టర్లు మధ్యలో ఆపారని, దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎత్తిపోతల పథకాలను త్వరగా పూర్తిచేయాలి: ఎంపీ రఘువీర్



దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న చిత్రియాల్, రాములోరిబండ, అంబాభవాని ఎత్తిపోతల పథకాలు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నెల్లికల్ మొదటిదశ ఎత్తిపోతల పనులు వేగంగా కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి కోరారు. అధికారులు వేగంగా స్పందించి ఈ పథకాలతో పాటు ఎత్తిపోతల పథకాలన్నింటినీ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ సూచించారు.

రాచకాల్వ పునరుద్ధరణపై చొరవ తీసుకోవాలి : ఎంపీ చామల



శాలిగౌరారం మండలానికి సాగునీరందించే రాచకాల్వ పునరుద్ధరణపై అధికారుల మధ్య సమన్వయం లోపించిందని, గత సమీక్షలోనే మంత్రి ఉత్తమ్ స్పష్టంగా ఆదేశాలిచ్చినా ఇరిగేషన్ అధికా రులు ఒక్క అడుగు ముందుకువేయలేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాచకాల్వ గుర్రపుడెక్కతో నిండిపోయిందని అన్నారు. షెట్టర్లు విరిగిపోయాయని, కాల్వ లైనింగ్ సైతం చేపట్టాల్సి ఉందని సమావేశం దృష్టికి తెచ్చారు.

ఇరిగేషన్ ట్రాన్స్‌కోకు బిల్లులు చెల్లించాలి : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ పథకానికి సంబంధించి ట్రాన్స్‌కోకు బిల్లులు చెల్లిస్తేనే పనులు ముందుకు సాగుతాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌ని కోరారు. గుర్రంపోడు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ పునరుద్ధరణ నేపథ్యంలో దాన్ని ఆనుకొని ఉన్న ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రహరీ 20 అడుగులు వెనక్కి జరిపితే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.

టీజీబీ ఖాతాదారుల రుణమాఫీపై పరిశీలించాలి: విప్ బీర్ల



రుణమాఫీ పథకంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు అన్యాయం జరిగిందని, అ సమయంలోనే తెలంగాణ ఏపీజీవీబీ పేరుని తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్చడంతో పాటు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లు మారడంతో ఆ ఖాతాదారులందరికీ రుణమాఫీ మొత్తం వెనక్కిపోయిందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. దీనిపై సీఎం దృష్టికి తీసుకెళ్లి వారికి మళ్లీ రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

పెండింగ్ పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే వీరేశం



నకిరేకల్ నియోజకవర్గ కీలకమైన బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు భూ సేకరణ పూర్తికి, కాల్వల నిర్మాణాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మూసీకాల్వలకు నిధులివ్వాలని కోరారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాల్వలకు శంకుస్థాపనలు చేయాలని కోరారు. అయిటిపాముల ఎత్తిపోతల మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మాటలు నమ్మి.. గూడు తీసేశాడు

● ఉన్న గుడిసె కూలగొట్టుకున్న నిరుపేద ● ప్రస్తుతం కమ్యూనిటీహాల్‌లో నివాసం




ఇల్లు తొలగించిన స్థలంలో రాజు, కమ్యూనిటీ హాల్ వద్ద రాజు కుటుంబం

శాలిగౌరారం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇల్లు మంజూరు చేయిస్తామని నాయకులు హామీ ఇవ్వడంతో సంతోషపడ్డాడు ఓ నిరుపేద. ఇల్లు వస్తుందని నమ్మకంగా చెప్పడంతో నమ్మిన అతను ఉన్న గూడు కూల్చుకున్నాడు. ఇందిరమ్మ ఇల్లు రాదని చేతులెత్తేయడంలో ఆందోళన చెందుతున్నాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలకేంద్రంలో జరిగింది. శాలిగౌరారంలోని ఎస్సీకాలనీకి చెందిన బట్టు రాజు ఆటో నడుపుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చిన్న గదిలో భార్య, ఇద్దరు పిల్లలతో నివాసముం డేవాడు. ఇల్లు మంజూరు చేయిస్తామని గ్రామంలోని కొంతమంది నాయకులు చెప్పారు. కొన్నిరోజుల తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని చెప్పడంతో ఉన్న గుడిసె కూలగొట్టి పాత ఇంటి స్థలాన్ని శుభ్రం చేసుకొని కొత్త ఇంటి నిర్మాణం కోసం రాయి, ఇసుక పోయించుకున్నాడు. ఇటీవల ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు అందజేసినప్పుడు అందులో తన పేరు లేకపోవడంతో రాజు తీవ్ర నిరాశ చెందాడు. వెంటనే రాజు స్థానిక నాయకులను కలవగా, నీకు రెండో విడతలో మంజూరు చేస్తామని చెప్పారని తెలిపారు. మొదట జాబితాలో తన పేరు ఉందని, ఇప్పుడు కావాలని తన పేరు తొలగించారని రాజు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం భార్య, ఇద్దరు కూతుళ్లతో కలిసి సమీపంలోని హరిజన కమ్యూనిటీ హాల్‌లో ఉంటున్నాడు. నాయకుల మాటలతో ఉన్న ఇల్లు కులగొట్టుకొని నిరాశ్రయుడిగా మారానని, తనకు మొదటి విడత లోనే ఇళ్ల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను, నాయకులను వేడుకొంటున్నాడు. లేకపోతే చావే శరణ్యమని ఆందోళన చెబుతున్నాడు. శాలిగౌరారం రాజుకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని ఎంపీడీవో జ్యోతి లక్ష్మి తెలిపారు. ఒకవేళ అయన ఇందిరమ్మ ఇల్లుకు అర్హుడైతే ఎమ్మెల్యేతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.

గరిష్ఠస్థాయి నీటిమట్టానికి చేరువలో మూసీ

కేతేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో నిలకడగా కొనసాగుతోంది. గత ఏప్రిల్‌లో ఆయకట్టుకు సాగునీటి విడుదల నిలిపి వేసిన నాటినుంచి వారం రోజుల క్రితం వరకు ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో నిలకడగా కొనసాగుతూ వస్తుంది. రోహిణి కార్తె ఆరంభం నుంచి ఎగువ ప్రాంతాల్లో అడపాదడపా కురుస్తున్న వర్షాలకు ఇన్‌ఫ్లో మరింత పెరిగింది. దీంతో సాగునీటి విడుదల నిలిపి వేసేనాటికి 618అడుగుల కనిష్ఠ స్థాయికి పడిపోయిన ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా ఒక్కో అడుగు పెరుగుతూ 641.55అడుగులకు చేరింది. ఈ ఎగువ ప్రాంతాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో వారం రోజులుగా ఎగువ నుంచి వరద నీటిరాక పూర్తిగా నిలిచిపోయింది. మూసీ నది ఎగువ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ నగరంలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మంగళవారం సాయంత్రం నుంచి తిరిగి ఇన్‌ఫ్లో ప్రారంభమయ్యింది. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుతం 641.45అడుగులు(3.56టీఎంసీలు) వద్ద నిలకడగా కొనసాగుతోంది. ఆయకట్టుకు నీటి విడుదల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.





సూర్యాపేట జిల్లా అర్వపల్లి-జాజిరెడ్డిగూడెం గ్రామాల మధ్యలో ఉన్న గుట్టకు చరిత్ర ఉంది. కాకతీయుల కాలంలో సామంత రాజులు ఈ గుట్టపై సామ్రాజ్యం ఏర్పాటు చేశారు. రెండు వేల అడుగుల ఎత్తులో ఏటవాలుగా ఉన్న దట్టమైన చెట్ల పొదలతో నిండిఉంటుంది. గుట్టపై నుంచి ఎటు చూసినా 20కిలో మీటర్ల వరకు కన్పిస్తుంది. గుట్ట మీద ఐదు ఎకరాల్లో రాతి కట్టడాలు, గుహలు, చెలిమ బావి ఉంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో పెద్దపెద్ద పచ్చని చెట్లతో ఉండి వందలాది రకాల పక్షులు నివసిస్తున్నాయి. నెమళ్లు, అడవి పందులు, జింకలు కూడా ఉండేవి. గుట్ట ఏటవాలుగా ఉండడంతో మధ్యాహ్నం రెండు గంటల నుంచే నీడ వస్తోంది. ● ఆంధ్రజ్యోతి, అర్వపల్లి

సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలి

● అంతర్జాతీయ సదస్సులో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



అంతర్జాతీయ సదస్సులో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, జులై 2(ఆంధ్రజ్యోతి): రైతులు ఆర్థికంగా బలోపేతం చెందాలంటే వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికను జోడించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ కో ఆపరేటివ్ వారోత్సవాలలో భాగంగా ఇంగ్లాండ్‌లోని మాంచస్టర్ రాష్ట్రంలో బుధవారం ప్రారంభమైన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కోఆపరేటివ్ వ్యవస్థ పనిచేయాల్సిన అవసరముందన్నారు. సొసైటీలను బలోపేతం చేస్తూ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠంచేస్తూ రైతులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించాలన్నారు. రైతు లేనిదే ఏ వ్యవస్థ లేదని, ప్రపంచవ్యాప్తంగా రైతులు వివిధ రకాల పంటల సాగుతో ఆయా దేశాల అభివృద్ధికి తమ వంతుగా చేయూత అందిస్తున్నారని అలాంటి రైతులకు, పెద్ద ఎత్తున పంట రుణాలు అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటల మార్పిడితో పాటు పంట రుణాలు, పాడి పరిశ్రమ, హార్టికల్చర్, సెరికల్చర్, పశు సంపదను పెంపొందించే అంశాలపై సహకార వ్యవస్థ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో చర్చిస్తున్న అంశాలను అవగాహన పెంపొందించుకొని, తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

ఎంజీయూ డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

నల్లగొండ టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ పరిధిలో నిర్వహించిన డిగ్రీ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను ఉపకులపతి అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, సీఈవో ఉపేందర్‌రెడ్డిలతో కలసి బుధవారం ఎంజీయూ విడుదల చేశారు. మొదటి సెమిస్టర్‌లో 21.76 శాతం, రెండో సెమిస్టర్‌లో 23.56శాతం, మూడో సెమిస్టర్‌లో 31.08 శాతం, నాలుగో సెమిస్టర్‌లో 36.05 శాతం, ఐదో సెమిస్టర్‌లో 37.03శాతం, ఆరో సెమిస్టర్‌లో 46.07 శాతం, ఉత్తీర్ణత సాధించినట్లు వీసీ తెలిపారు. ఫలితాలు పూర్తి వివరాలను యూనివర్శిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషినల్ కోఆర్డినేటర్లు, డాక్టర్ ప్రవళిక, అడిషినల్ కోఆర్డినేటర్ బిక్షమయ్య పాల్గొన్నారు.

భవితకు ప్రభుత్వం భరోసా

● దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు ● నిత్యం ప్రత్యేక కృత్యాల ద్వారా మెళకువలు ● ఉమ్మడి జిల్లాకు రూ.1.66కోట్లు నిధులు

భువనగిరి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమాజంలో వేసే ప్రతి అడుగుకు వైకల్యం అడ్డుకాకూడదు. మనోధైర్యంతో ముందడుగు వేసేందుకు భవిత కేంద్రాలు శిక్షణ ఇస్తున్నాయి. నిత్య కృత్యాలతో పాటు విద్య, స్పీచింగ్ థెరపీ నేర్పిస్తున్నారు. అందులో భాగంగా భవిత కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. చిన్న తనంలో పోలియో, శిశు పక్షవాతం, ఎముకల బలహీనత, బహుళ వైకల్యం ఉన్న వారి విభిన్న ప్రతిభావంతులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు ఫిజియోథెరపీ తదితర పరీక్షలు నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా పరిధిలోని భవిత కేంద్రాలకు మహర్దశ రానుంది. భవిత కేంద్రాలను పటిష్ఠం చేసేందుకు

ఉమ్మడి జిల్లాలోని భవిత కేంద్రాలు

జిల్లా	కేంద్రాలు	నిధులు
యాదాద్రి	17	రూ. 39,89,295
నల్లగొండ	31	రూ.72,74,863
సూర్యాపేట	23	రూ.53,97,479

రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు సమగ్ర శిక్ష ణ ప్రాజెక్టు కింద పనిచేస్తున్న 71కేంద్రాలకు మరమ్మతులు, ఇతర సదుపాయాలు కల్పించేందుకు రూ.1.66 కోట్లు మంజూరు చేసింది. ఉమ్మడి జిల్లాల పరిధిలో భవితకు 20 సొంత భవనాలు, 51 పాఠశాలల్లో కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఆయా కేంద్రాల్లో కొన్ని ఏళ్లుగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. ఫిజియోథెరపిస్టులు, స్పీచ్ థెరపిస్టులు సేవలంది స్తున్నారు. ప్రస్తుతం ఉన్న

పనులు చేపడుతారిలా..

నూతన అదనపు గదులు, భవన మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టనున్నారు. కొత్త గది నిర్మాణానికి రూ.7లక్షలు, భవిత ఆవరణ ర్యాంపునకు రూ.లక్ష, పిల్లలను ఆకర్షించేందుకు భవితకేంద్రం లోపల, ఆవరణలో పేయింటింగ్ చేసేందుకు రూ.1.5 లక్షలు ఖర్చు చేయనున్నారు.



భువనగిరిలోని భవిత కేంద్రం

కేంద్రాలకు మరమ్మతులు, కొత్త గదుల నిర్మాణం, ఇతర సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన పనులు ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేయాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది.

మెరుగైన వసతులు సమకూరుతాయి

విభిన్న ప్రతభావంతుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలకు మెరుగైన వసతులు సమకూర్చేందుకు సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంజూరు చేసిన నిధులు దోహదప డతాయి. మా కేంద్రంలో మొత్తం 15మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు ఉన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగే అవకాశం ఉంది.
రవీందర్‌రెడ్డి, ఐఈఆర్‌పీ భువనగిరి, భవిత కేంద్రం నిర్వాహకుడు.

వేలిముద్రలకు సెలవిక

(5వ పేజీ తరువాయి)

కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తపాలా శాఖ అధికారులు, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక యాప్ అందుబాటులోకి వచ్చేలోగా పింఛన్‌దారుల సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో మృతి చెందిన పిం ఛన్‌దారుల స్థానంలో వారి భార్యలకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నారు. వలస వెళ్లి మూడునెలలుగా పింఛన్ తీసుకోని లబ్ధిదారులు, మృతి చెందిన లబ్ధిదారుల పేర్లు తొలగించడం, సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన వాటిని పరిష్కరించడం, రెగ్యులర్ పింఛన్‌దారుల వివరాలు గుర్తించాలని సూచిస్తున్నారు. కొత్తగా అర్హులైన పింఛన్‌దారుల వివరాలు నమోదు చేసుకున్నట్లయి తే ప్రభుత్వం అనుమతిచ్చిన వెంటనే చెలించేందు కు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ ఫేస్ రికగ్నేషన్ ఆధారిత పింఛన్ల పంపిణీతో సిబ్బందికి పని సులువుకానుంది. గురువారం సూర్యాపేట జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. వారం రోజుల్లోగా జిల్లాలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం పింఛన్‌దారులకు ఫేస్ రికగ్నేషన్ ఆధారితంగా ఇచ్చేందుకు ప్రభు త్వం సన్నాహాలు చేస్తుందని, ప్రస్తుతం శిక్షణలు ఇస్తున్నట్లు డీఆర్డీవో కె.నాగిరెడ్డి వెల్లడించారు.



కల్మలచెర్వులో విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతి

గరిడేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతిచెందింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కల్మలచెర్వు గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కల్మలచెర్వు గ్రామానికి చెందిన గుండెబోయిన అచ్చమ్మ(60) మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇంట్లో ఉన్న వస్తువులను తొలగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు ఇంటి గ్రిల్‌కు తగలడంతో గమనించకుండా ఆమె దానికి తగలడంతో విద్యుదాఘాతానికి గురై అచ్చమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ చలి కంటి నరేష్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఆయన తెలిపారు.



అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

మర్రిగూడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ అన్నారు. భారతదేశంపై అమెరికా దుర్మార్గపు చర్యలు ఆపాలని బుధవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అమెరికా రాయబారి కార్యాలయ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. దేశ ప్రయోజనాలను, ప్రతిష్ఠను అమెరికాకు తాకట్టు పెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రికి ఘనస్వాగతం

చిట్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు బుధవారం చిట్యాలలో ఘనంగా స్వాగతం పలికారు. నల్లగొండలో జరిగే సమీక్షా సమావేశానికి వెళ్తున్న ఆయన మొదటిసారి చిట్యాలకు రావడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, ఎద్దులపురి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు


రాంచందర్‌రావును సన్మానిస్తున్న రవిగౌడ్

నల్లగొండ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రామచందర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించినట్లు రవిగౌడ్ తెలిపారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యామ్‌సుందర్, రామబ్రహ్మణచారి ఉన్నారు.

వాలీబాల్ కిట్ బహూకరణ

చిట్యాలరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలిమినేడుకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అంతటి నర్సింహగౌడ్ జన్మదినం సందర్భంగా బుధవారం క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను బహూకరించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, యువత క్రీడలపై మక్కువ చూపి ప్రతిభతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు అంతటి పారిజాత, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, గోలి అరవింద్, అరూరి శివకుమార్, వడ్డెపల్లి ఉపేందర్, లింగస్వామి, నాగార్జున, చిన్నా, అరుణ్, విక్కి, అజయ్, మనోజ్, మణి, శివశంకర్, స్వామి, విష్ణు, నాని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. చండూరులో పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. తమ పార్టీకి చెందిన మునిసిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్నకు చెందిన భవనాన్ని సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పతనానికి నాంది అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి మంత్రి జగదీష్‌రెడ్డి, కేటీఆర్ సహకారంతో చండూరు మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోకుండా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పరిపాలనను పక్కకుబెట్టి తుగ్లక్ అరాచకాలకు తెరలేపుతున్నాడని విమర్శించారు. రోడ్డు వెడల్పు పనులకు డీపీఆర్ లేకుండా ఒక దగ్గర 95 ఫీట్లు, మరో దగ్గర 90ఫీట్లు, వారి పార్టీ అనుచరుల గణానికి, ముడుపులు ముట్టిన చోట 85 ఫీట్లు అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వ్యవహరిస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా తాము మంజూరు చేసిన నిధులే తప్ప, ఏ ఒక్క రూపాయి కూడా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం కేటాయించలేదని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. చండూరు మండల కేంద్రంలో చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. కేసీఆర్ నాయకత్వంలో తాము ఎన్నో పోరాటాలు చేశామని, తెలంగాణ తెచ్చిన తాము ఇలాంటి దగాకోరు, దగుల్బాజీలకు భయపడేది లేదన్నారు. తమ పార్టీ కార్యకర్తల కోసం ఎంతటి త్యాగానికైనా, పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు మీ అరాచకాలను, అకృత్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాలి సతీష్, చండూరు, చౌటుప్పల్ మాజీ జడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం, పెద్దిటి బుచ్చిరెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, పెదగోని వెంకన్న, కురుపాటి సుదర్శన్, తేలుకుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల జానయ్య పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య, నాయకులు

నల్లగొండ రూరల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర కోశాధికారి కేఎస్‌రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాసాని వెంకటయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జూలై 9వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మె కరపత్రం ఆవిష్కరణ, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని ఆర్టీసీలు తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజయన్ అధ్యక్షుడు కందుల నరసింహ, డిపో అధ్యక్షుడు ఎం.నరసింహయ్య, డిపో కోశాధికారి సీహెచ్ రేవతి, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

మునిసిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందజేత


కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న సీఐటీయూ నాయకులు

చిట్యాల: సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు జిట్ట నగేష్ కోరారు. సార్వత్రిక సమ్మె నోటీసును బుధవారం స్థానిక మునిసిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఏనుగు వెంకట్‌రెడ్డి, రుద్రవరం నర్సింహ, జడల నర్సింహ, జిట్ట నరేష్, బాకీ అండాలు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

● ప్రజా సంఘాల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య

నల్లగొండరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన చేపట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌లో కార్మిక వర్గం, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన నిర్వహించే సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రజలపై ఆర్థిక భారం మోపుతుందని ఆరోపించారు. ప్రజలు, రైతాంగం, కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికవర్గ హక్కులను రద్దు చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌ను కఠినతరం చేసి, కార్మికులను సంఘాల నుంచి దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. అంతేకాక పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. కార్మిక సంఘాల నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులను దేశాన్ని అప్పగించాలన్న కేంద్రప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు. కార్మికవర్గానికి శ్రమకు తగిన ఫలితం దక్కనీయకుండా కనీస వేతనాలు అందించకుండా, ఎలాంటి సామాజిక భద్రత పథకాలు అమలు చేయకుండా చూస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, శ్రీశైలం, గంజి మురళీధర్, అవిశెట్టి శంకరయ్య, ఎండీ సలీం, సత్తయ్య, శ్రీనివాస్, పరశురాములు, మహేష్, వరలక్ష్మి, కొండ అనురాధ, వెంకన్న, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేయాలి


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కేతేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో దెబ్బతిన్న వివిధ గ్రామాల రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ డిమాండ్ చేశారు. మండలవ్యాప్తంగా అధ్వానంగా ఉన్న రహదారుల మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు. మండల కేంద్రం కేతేపల్లి నుంచి కొండకిందిగూడెం, కొత్తపేట గ్రామాలకు వెళ్లే రోడ్లు, కాసనగోడు రోడ్డు నుంచి గుడివాడకు వెళ్లే రోడ్డు, 65వ నెంబరు జాతీయ రహదారి నుంచి తుంగతుర్తికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు కేటాయించి రహదారులకు మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక ఎంపీడీవో బి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎ.అనిత, జి.వేణుగోపాలరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, పద్మ, ఎస్.విజయలక్ష్మి, వి.నాగయ్య, ఎన్.సంధ్య, వి.సౌడయ్య, పి.రమేష్, ఎల్.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగార్జున

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నల్లగొండ(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు జఠిలంగా ఉన్నాయని, వాటన్నింటిని పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశానికి హాజరైన ఆయన్ను కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ స్పందిస్తూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ వంటి వాటికి వారం రోజుల్లోనే నిధులు విడుదల చేస్తామని, మిగతా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ కొంతకాలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జిల్లా కేంద్రంలోని బీకే పెంటయ్య హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని, నిధులు కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. అంబేడ్కర్ భవన నిర్మాణాలకు స్వల్పమైన నిధులు మాత్రమే మంజూరు చేశారని అవి చాలక గత నాలుగేళ్లుగా నిర్మాణాలను చేపట్టడం లేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై పోలీస్‌శాఖ వేగవంతంగా స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద బాధితులకు వచ్చే పరిహారం నిధులు లేక పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే నిధులను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రెమిడాల పరశురాములు, గాదె నర్సింహ, వంటెపాక కృష్ణ, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే

హక్కు కూసుకుంట్లకు లేదు'

చండూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆ భూమిలో అక్రమంగా భవనం నిర్మించారు. దానిని అధికారులు కూల్చివేస్తే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిపై నెపం వేయడం సరైంది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొరిమి ఓంకారం, అనంత చంద్రశేఖర్ అన్నారు. బుధవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చండూరు మునిసిపల్ చైర్మన్‌గా అధికారాన్ని అడ్డు పెట్టుకుని భూకబ్జాలు చేస్తుంటే ఆనాడు ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆయనపై వేధింపులకు గురి చేస్తుంటే బోరున విలపించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకుండా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అడ్డుకుంటే, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రూ.15కోట్లు బిల్లులు చెల్లించేలా అధికారులను ఆదేశించినట్లు గుర్తు చేశారు. రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే స్థాయి కూసుకుంట్లకు లేదన్నారు. ఆనాడు మునుగోడు ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసినందుకే నియోజకవర్గానికి వందల కోట్లు నిధులు వచ్చాయని గుర్తు చేశారు. సమావేశంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్‌యాదవ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు అబ్బనబోయిన లింగయ్యయాదవ్, కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, సాపిడి రాములు, కావలి ఆంజనేయులు, కలిమికొండ జనార్ధన్, నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, గంట సత్యం, మందడి శంకర్‌రెడ్డి, ఇరిగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మహాలక్ష్మి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ


అనంత స్వర్ణగిరి మహలక్ష్మీ దేవీ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని మాండ్ర-కక్కిరేణి గ్రామాల శివారులో అనంత స్వర్ణగిరి వద్ద ఉన్న శ్రీ మహాలక్ష్మి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించే వేడుకను ఆద్యంతం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని స్తుతిస్తూ చేసిన గీతాలాపన ఆకట్టుకుంది.

డీసీసీ పదవిని యాదవులకు ఇవ్వాలి

నల్లగొండ టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజుయాదవ్ మంత్రులను కోరారు. జిల్లా కేంద్రానికి బుధవారం వచ్చిన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో నాయకులు చల్లా కోటేష్‌యాదవ్, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, గుండెబోయిన సురేష్‌యాదవ్, నడ్డి శంకర్‌యాదవ్, జానాపాటి శంకర్‌యాదవ్, మోదాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మెప్మా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బక్కయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 256 మంది ఉద్యోగులకు ఐకేపీ ఉద్యోగుల మాదిరిగా పే స్కేల్ అమలు చేసేందుకు జీవో 157ను 2023 ఆగస్టులో విడుదల చేశారని తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్.సరిత, సీహెచ్. పద్మ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.


మంత్రి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న యాదవ సంఘం నాయకులు

'మలబార్ సంస్థను ఏర్పాటును విరమించుకోవాలి'

రామగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మలబార్ గోల్డ్ జ్యూయలరీ సంస్థను ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో వృత్తి మీద ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్న స్వర్ణకారుల పరిస్థితి రోడ్డున పడే ప్రమాదం ఉందని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి, ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోపి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే మార్కెట్లో కార్పొరేట్ జ్యువెలరీ షాపుల ఏర్పాటు వల్ల ఎంతోమంది స్వర్ణకారులకు చేతినిండా పనులు దొరక్క అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా. కొత్తగా ఏర్పాటు చేయనున్న మలబార్ గోల్డ్ జ్యువెలరీ సంస్థ ఏర్పాటుతో రాష్ట్రంలో స్వర్ణకారుల పరిస్థితి మరింత దిగజారనుందన్నారు. స్వర్ణకారుల కుటుంబాల దృష్ట్యా ప్రభుత్వం స్పందించి మలబార్ గోల్డ్ జ్యువెలరీ సంస్థ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకుండా స్వర్ణకారులను ఆదుకోవాలని కోరారు. స్వర్ణకారుల విజ్ఞప్తులను పట్టించుకోకుండా మలబార్ గోల్డ్ జ్యూయలరీ సంస్థను ఏర్పాటు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యుల ఆర్థికసహాయం

చిట్యాలరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలలోని వెలిమినేడుకు చెందిన ట్రాక్టర్ ఓనర్ సుర్కంటి ప్రతాప్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. వెలిమినేడు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు బుధవారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సభ్యులు సేకరించిన రూ. 1.22 లక్షలను మృతుని భార్య రేణుక అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బుట్టి పురుషోత్తం, కాటం సత్తయ్య, అరూరి శ్రీశైలం, గుండెపురి చంద్రయ్య, కందాటి భాస్కర్‌రెడ్డి, నోముల రామ్‌కుమార్, అరూరి జానయ్య, వరికుప్పల వెంకటేష్, బద్దుల శేఖర్, పి.కొండల్, మేడి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దరఖాస్తుల పరిశీలన

● తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్

మర్రిగూడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): భూభారతి కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకున్న వాటికి గురువారం నుంచి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభించనున్నట్లు మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన నెలలో భూ సమస్యలపై భూభారతి ద్వారా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 1272 మంది భూ సమస్యలు పరిష్కరించాలని రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చండూరు ఆర్డీవో ఆదేశాల మేరకు నేటి నుంచి రెవెన్యూ సిబ్బందితో దరఖాస్తులను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.


భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధిత రైతుకు ఏడు రోజుల్లో తమ వివరణ ఇచ్చేందుకు వెసులుబాటు కల్పిస్తూ నోటీస్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఆ నోటీసుకు రైతు వివరణ ఇచ్చిన అనంతరం దరఖాస్తును విచారణ చేసి తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిష్కారంపై విచారణ ప్రక్రియ ఆగస్టు 14వ తేదీ వరకు కొనసాగుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

చిన్నారి వైద్య ఖర్చులు భరిస్తాం

మానవత్వం చాటుకున్న ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ ప్రీతిరెడ్డి దంపతులు


ప్రణయ్ తల్లిదండ్రులతో ఎన్ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి

మర్రిగూడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన బెల్లం యాదగిరి, స్వరూప దంపతుల కుమారుడు బెల్లం ప్రణయ్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. పదేళ్ల నుంచి ఈ వ్యాధికి తన కున్న ఆస్తులను అమ్మి చికిత్స చేయిస్తున్నాడు. ప్రస్తుతం వైద్య ఖర్చుల కోసం ఆర్థికస్తోమత లేకపోవడం వల్ల కుమారునికి వైద్యం చేయించడానికి దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య విషయాన్ని మండలంలోని ఇందుర్తి మేటిచందాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్‌ప్రీతిరెడ్డి దంపతులకు తెలియజేశాడు. ప్రస్తుతం హైదరాబాద్‌కు వచ్చిన కుంభం శ్రీనివాస్‌ప్రీతిరెడ్డి దంపతులను బుధవారం గిరి యాదయ్యతో పాటు బెల్లం యాదగిరి, స్వరూప దంపతులు కలిశారు. వారికి బాలు డి సమస్యను విన్నవించి సహాయం చేయాలని వేడుకున్నారు. స్పందించిన ఎన్ఆర్ఐ దంపతులు ప్రణయ్‌కి పూర్తి వైద్యం ఆపరేషన్ అయ్యే ఖర్చులు మేమే భరిస్తామ ని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. ప్రణయ్‌కి వైద్యం కో సం ముందుకు వచ్చి చేయూత నియడంతో ప్రణయ్ తల్లిదండ్రులు మీకు రుణపడి ఉంటామంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఆర్ఐకి చెందిన దంపతులు ప్రణయ్‌కి వైద్యం ఖర్చు పూర్తిగా భరిస్తామని హామీ ఇవ్వడంతో మండల ప్రజలు అభినందించారు.



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	517.60 (144.9362)	25,789	900
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.45 (3.56)	180.67	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	156.429 (21.635)	నిల్	4,000

చికెన్ ధరలు: లైవ్: రూ.120 | డ్రెస్: రూ.190 | స్కిన్‌లెస్: రూ.210



ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి

- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో పలు సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యేలు
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన కలెక్టర్లు ఇలా త్రిపాఠి, హనుమంతరావు, తేజస్ నందలాల్ పవార్

జిల్లాకేంద్రంలో మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, విప్ అయిలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎంపీలు కిరణ్‌కుమార్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, బీఎల్ఆర్

నల్లగొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభి వృద్ధికి కృషి చేస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్యభవన్‌లో బుధవారం నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అభివృద్ధిపై ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా తోడ్పాడునందిస్తుందని, సీజన్‌లో ఎరువుల సరఫరా లో ఇబ్బందుల్లేకుండా ప్రతిరోజూ మండలస్థాయిలో అధికారులు సమీక్ష చేయాలన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం వచ్చాక..

- మిగతా 6వ పేజీలో...

సస్యశ్యామలం చేస్తాం



ఉమ్మడి జిల్లాలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధానమైన భూసేకరణను వేగవంతం చేయాలి. ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆర్డీవోలు నిరంతరం నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ పూర్తిచేయిస్తేనే పథకాలు పూర్తవుతాయి. అటవీశాఖ అనుమతుల విషయంలోనూ కలెక్టర్లు ప్రత్యేకచొరవ తీసుకోవాలి. రాబోయే మూడున్నరేళ్లలో ఉమ్మడి జిల్లాని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. క్షేత్రస్థాయిలో భూసేకరణ సమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు నా చుట్టూ, సెక్రటేరియట్ చుట్టూ తిరిగితే ప్రయోజనం ఉండదు. బ్రాహ్మణవెల్లంల పెండింగ్ బిల్లుల మంజూరుకు కృషి చేస్తాం. త్వరలో ఈ పనులు పూర్తవుతాయి. ఏఎమ్మార్పీ హైలెవల్ కెనాల్ ఆధునీకీకరణకు రూ.400 కోట్లు మంజూరు చేశామని, త్వరలో టెండర్లు మొదలవుతాయి. డిండి ప్రాజెక్టు గురించి, ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. డిండి లిఫ్ట్‌కు నీటి వసతి లేదని, నేను మంత్రి అయ్యాకే రూ.1800 కోట్లు మంజూరు చేసి, ఏదుల నుంచి నీటి వసతి కల్పించా. ఈ పనులకు టెం డర్ల ప్రక్రియ కొనసాగుతుంది. అదేవిధంగా నెల్లికల్ ఎత్తిపోతల పథకం మొదటిదశను వేగంగా పూర్తి చేయాలి.భూసేకరణ విషయంలో అధికారులు మానవీయ దృక్పథం లో వ్యవహరించి, వాస్తవ మార్కెట్ ధరకు అనుగుణంగా ధర చెల్లించేలా చూడాలి.

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి

7

జిల్లాకు అత్యధిక నిధులు



ఆర్అండ్‌బీ శాఖ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అత్యధికంగా నిధులు మంజూరు చేస్తున్నాం. భవిష్యత్‌లోనూ అన్నిశాఖల ద్వారా ఉమ్మడి జిల్లా అభ్యున్నతికి తోడ్పాడునందిస్తాం. సంగెం బ్రిడ్జికి రూ.45 కోట్ల నిధులు మంజూరు చేశాం. నల్లగొండ- మల్లేపల్లి, దేవరకొండ-డిండి రోడ్లను విస్తరించే పనులు చేపట్టాం. చిట్యాల-భువనగిరి-జగదేవ్‌పూర్ రోడ్డుని కూడా హ్యామ్ పద్ధతిలో చేపడుతున్నాం. జిల్లాకేంద్రంల కలెక్టరేట్ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని రూ.8కోట్లతో నిర్మించాం. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలి.

- రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అక్కడ ఆయనే పవర్‌ఫుల్



- నకిరేకల్ విద్యుత్ సబ్ డివిజన్‌లో హల్‌చల్
- నిబంధనలు హుష్‌కాకి
- బినామీ పేరిట కాంట్రాక్టులు
- విధులకు డుమ్మా కొట్టి జిల్లా స్టోర్స్‌లో నిత్యం హడావుడి

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ విద్యుత్ సబ్‌డివిజన్‌లో ఆ సార్ సూపర్‌పవర్‌గా వ్యహరించడంతో పాటు జిల్లా విద్యుత్ శాఖలో అంతా తానై రాజ్యమేలుతున్నాడన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో రాజకీయ పార్టీ, ఆ పార్టీలోని ప్రజాప్రతినిధి అండదండలు చూసుకొని ఈవిధంగా వ్యహరిస్తున్నాడని కింది స్థాయి ఉద్యోగు లు గుసగుసలాడుకుంటున్నారు. నకిరేకల్ సబ్ డివిజన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం చేస్తున్న సదరు ఉద్యోగ సంఘం నాయకుడు శాఖపై పట్టు సాధించుకొని తనకు ఎదురు లేదు అన్న విధంగా ప్రవరిస్తున్నాడని సమాచారం. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సొంతశాఖలోనే కాంట్రాక్ట్ పనులు చేయ డం నిషేధం. కానీ నకిరేకల్ నియోజకవర్గంలోని సదరు రాజకీయ పార్టీ బలంతో ఏకంగా తన కుటుం బ సభ్యుని పేరిట కాంట్రాక్టులు పొందడమే కాకుండా ఆ పనులు నాణ్యత లేకుండా చేస్తూ లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తెలుస్తుంది.

ముడుపులతో పోస్టు క్రియేషన్ ...

నకిరేకల్ నుంచి మాచర్లకు వెళ్లే జాతీయ రహదారిపై ఉన్న (నకిరేకల్- నల్లగొండ రహదారిలో) ఓ చిన్నపాటి గ్రామంలో అవసరం లేకున్నా లైన్‌మెన్ పోస్టును క్రియేట్ చేయడానికి నకిరేకల్ సబ్ డివిజన్‌లో సూపర్ పవర్‌గా వ్యహరిస్తున్న వ్యక్తి రూ.2లక్షల ముడుపులు తీసుకొని ఓ పోస్టును క్రియేట్ చేయించారు. ఈ 2లక్షలలో డివిజన్ కార్యాలయంలో కింది నుంచి పైస్థాయి వరకు పంపకాలు చేసినట్లు తెలిసింది. వాస్తవానికి అయితే ఆ గ్రామంలో కేవలం 356 విద్యుత్ కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఈ గ్రామంలో జేఎల్ఎం లేదా ఏఎల్ఎంతోనే పనులు చేయించే అవకాశం ఉన్నా ఆ లైన్‌మన్ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ గ్రామంలో కొత్త పోస్టును క్రియేట్ చేయడం గమనార్హం. దీంతో ఆ పోస్టు పొందిన వ్యక్తి తన వ్యక్తిగత వ్యాపారాలు చేసుకుంటూ శాఖలో మాత్రం పని చేయకుండా తిరుగుతున్నట్లు సమాచారం. వాస్తవమైతే ఈ లైన్‌మన్ పోస్టును తిప్పర్తి, నల్లగొండ టౌన్-3, చండూరు వంటి ప్రాంతాల్లో 6వేల సర్వీస్ కనెక్షన్లు ఉన్న చోట సర్వీసులను విభజించి అలాంటి చోట లైన్‌మన్‌లను నియమించాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా సదరు ఉన్నతాధికారి వ్యవహరిస్తున్నాడు. ఇకపోతే పోస్టు ఒక చోట విధులు మరో చోట పనిచేస్తున్న వివరాలు మరిన్ని వెలుగులోకి వచ్చాయి. ఇందులో ఆర్టీజన్లు అధికంగా ఉండగా ఓ జేఎల్ఎం కూడా ఉన్నాడు. కడపర్తిలో ఉద్యోగం చేయాల్సిన వ్యక్తి వల్లభాపురం, శాలిగౌరారంలో పనిచేయాల్సిన వ్యక్తి వల్లాలలో, కొండాపురం పనిచేయాల్సిన వ్యక్తి అడ్లూర్‌లో కేతేపల్లిలో పనిచేయాల్సిన ఉద్యోగి కొండారంలో పనిచేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఈదులూరు పనిచేయాల్సిన ఉద్యోగి మనిమిద్దెలో, వల్లాలో పనిచేయాల్సిన వ్యక్తి కేతేపల్లిలో అడ్లూర్‌లో పనిచేయాల్సిన వ్యక్తి పందెనపల్లిలో పనిచేస్తున్నారు. ఇక మనిమిద్దె పనిచేయాల్సిన వ్యక్తి కట్టంగూరు, కాసనగోడులో పనిచేయాల్సిన వ్యక్తి నకిరేకల్, ఆరెగూడెంలో పనిచేయాల్సిన వ్యక్తి చెరుకుపల్లిలో పనిచేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదంతా పైస్థాయి అధికారులకు తెలిసే నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

నిత్యం జిల్లా స్టోర్స్‌లోనే హడావుడి

నకిరేకల్ నియోజకవర్గంలో ఆయన పనిచేయాల్సిన లైన్ ఇన్‌స్పెక్టర్ పనులను పక్కన బెట్టి నిత్యం ప్రతీరోజు జిల్లా కేంద్రంలోని ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ స్టోర్స్‌లో దర్శనమిస్తుంటాడు. ఏకంగా గేట్ పాస్‌ల వద్ద ఆయననే సంతకాలు చేసుకుంటూ ఆయనే స్టోర్స్ సామగ్రిని డ్రా చేసుకోవడం గమనార్హం. కుటుంబ సభ్యుని పేరిట కాంట్రాక్టులు పొంది వాటి ద్వారా సదరు ఇన్‌స్పెక్టర్ రూ.లక్ష లబ్ధి పొందడమే కాకుండా పైరవీలు సాగిస్తుండటం విశేషం. ప్రతీసారి బదిలీల సమయంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఇక స్టోర్స్‌లోనైతే ఆయన ఆడిదే ఆట పాడిందే పాటగా మారింది. ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖకు సంబంధించి నల్లగొండలో ఉన్న స్టోర్స్ కేంద్ర బిందువు. ఈ స్టోర్స్ నుంచే విద్యుత్ శాఖకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, ఇన్సులేటర్, కాసారాలు, జే వైర్ వంటి పరికరాలు సరఫరా చేస్తుంటారు. కోట్లు విలువైన సామగ్రి ఉన్న జిల్లా స్టోర్స్‌లోకి శాఖలో పనిచేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ బినామీ కాంట్రాక్టర్ అవతారమెత్తి నిత్యం అందులోనే సంచరించడం పలు అనుమానాలకు తావిస్తుంది.

ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు

నకిరేకల్ సబ్ డివిజన్ పరిధిలో వస్తున్న ఆరోపణలు ఇంకా తన దృష్టికి రాలేదు. ఎక్కడైనా అలాంటిది జరిగితే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటాం. పోస్టు క్రియేషన్‌లో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయనేది కొందరూ చేస్తున్న ఆరోపణలు మాత్రమే. ఈ విషయంలో పూర్తిస్థాయి నివేదికలు తెప్పించుకొని పరిశీలిస్తాం. కొందరు సిబ్బంది ఇష్టానుసారంగా పరస్పరం ఒప్పందం మేరకు డ్యూటీలు మార్చుకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటాం.

- అన్నయ్య, డీఈ ఆపరేషన్స్ నల్లగొండ

14న తిరుమలగిరికి సీఎం రాక



కొత్తరేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమ సభ

నల్లగొండ, జూలై 2(ఆంధ్రజ్యోతిప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 14న తిరుమలగిరికి రానున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మరో ప్రతిష్టాత్మక పథకం ప్రారంభోత్సవానికి వేదిక కాబోతోంది. రేషన్‌కార్డుల ద్వారా నిరుపేదలకు ఉచితం గా సన్న బియ్యం ఇచ్చే పథకాన్ని ఇటీవల సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.తాజాగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో నిర్వహించే బహిరంగసభ ద్వారా ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రకటించారు. ఈ నెల 14న తిరుమలగిరి పట్టణంలో నిర్వహించే ఈ బహిరంగసభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు పదేళ్ల తర్వాత కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తుండడంతో ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున కొత్తరేషన్‌కార్డులు రాబోతున్నాయి.

13లోగా కొత్తరేషన్‌కార్డుల ఎంపిక పూర్తయ్యేలా..

కొత్తరేషన్‌కార్డులను ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఈనెల 13 లోపే కొత్తరేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశాలమేరకు పౌరసరఫరాలశాఖ, రెవన్యూశాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. గతంలో మీసేవా ద్వారా వచ్చిన దరఖాస్తులు, ప్రజాపాలన దరఖాస్తులతోపాటు, ఇటీవల సేకరించిన దరఖాస్తులను అన్ని కోణాల్లో వడపోస్తున్నారు. క్షేత్రస్థాయిల్లో ఇప్పటికే పరిశీలించారు. ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులు భారీగా రావడంతో ఆచితూచి ఎంపిక చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు..

- మిగతా 6వ పేజీలో...

ఎంజీయూలో విద్యార్థుల ఘర్షణ

నల్లగొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం అన్నెపర్తి శివారులోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో బుధవారం రాత్రి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మెస్‌లో లైన్‌లో నిలుచున్న సమయంలో నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసింది. వివరాల్లోకి వెళితే యూనివర్సిటీలోని హాస్టల్‌లో ఆయా విభాగాలకు సంబంధించిన 1000 మంది విద్యార్థులు ఉన్నారు. బుధవారం రాత్రి 8గంటల సమయంలో మెస్‌లో విద్యార్థులు భోజనం చేయడం కోసం లైన్లో నిలబడ్డ సమయంలో ఒక విద్యార్థి మధ్యలో రావటంతో ముందుగా లైన్‌లో నిలబడిన విద్యార్థి 'తమ్ముడు లైన్లో రాపో' అని సూచించాడు. తమ్ముడూ అంటావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సమీపంలోని విద్యార్థులతో ఘర్షణకుదిగాడు. దీంతో ఇంజనీరింగ్, ఇంటిగ్రేటెడ్ పీజీ విద్యార్థులు అర్ధగంట సేపు కొట్టుకున్నారు. యూనివర్సిటీలో గొడవ జరిగిందని తెలుసుకున్న నల్లగొండ రూరల్ పోలీసులు మెస్ వద్దకు వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గతంలో గొడ్డుకారం పెట్టారని విద్యార్థినులు ఆందోళనకు దిగినప్పటికీ మెస్‌లో పొరపాట్లను సరిదిద్దే విషయంలో యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా అప్పట్లో విద్యార్థుల మీదనే చర్యలు తీసుకున్నారు. అధికారుల నిర్లక్ష్యంవల్లే మెస్‌లో వివాదాలు అధికమవుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు.

నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు : ఎస్పీ

నల్లగొండ క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): నిబద్ధతతో పనిచేస్తేనే పోలీసలకు గుర్తింపు ఉంటుందని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ విల్సన్, ఏఆర్ ఎస్ ఐ చందులాల్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ యాదయ్య, ఎల్‌జీఎస్ సత్యనారాయణలు పదవీ విరమణ పొందారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎస్పీ వారిని సత్కరించి వారు పోలీసుశాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ కత్తిమీద సాములాంటిదని, పోలీస్ శాఖలో పని చేసి పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. విరమణ పొందిన వారి సేవలు, అనుభవాలు పోలీస్‌శాఖకు చాలా అవసరమ న్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలన్నారు. పదవీ విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఏవో శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు పాల్గొన్నారు.

సిబ్బంది భద్రత ఎంతో ముఖ్యం

- టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు

నల్లగొండటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రజలకు నిరంతరం సేవలందించే క్రమంలో విద్యుత్ సిబ్బంది ప్రాణాలు కూడా ముఖ్యమని టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని విద్యుత్ విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలని సూచించారు. వర్షాకాలంలో ఈదురుగాలులు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగిపడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశంలో విద్యుత్‌శాఖ టెక్నికల్ డీఈ కృష్ణారావు, నల్లగొండ ఆపరేషన్స్ డీఈ అన్నయ్య, దేవరకొండ డీఈ సిహెచ్. విద్యాసాగర్, ఏడీఈ టెక్నికల్ నవీద్ అహ్మద్ పాల్గొన్నారు.

హామ్ విధానంలో రోడ్ల నిర్మాణం

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి



ఆర్అండ్‌బీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోమటిరెడ్డి, చిత్రంలో మంత్రి లక్ష్మణ్‌కుమార్, విప్ అయిలయ్య, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

నల్లగొండ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రూ.1200 కోట్లతో హామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు వెల్లడించారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష అనంతరం ఆర్అండ్‌బీ ఎస్ఈ కార్యాలయాన్ని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హామ్ విధానంలో మండల కేంద్రాలనుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్డు నిర్మాణానికి గత కేబినెట్లో ఆమోదం పొందినట్లు చెప్పారు. ఇందులో కాంట్రాక్టర్ 40శాతం, బ్యాంకు ద్వారా 60శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. ఈ విషయంపై హైదరాబాద్‌లో ఆర్అండ్‌బీ ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి రూ.3వేల కోట్లతో పనులకు టెండర్లు పిలువనున్నామని, మొదటి దశలో రూ.5190 కోట్లతో, రెండో దశలో రూ.7వేల కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ శాఖలో ఖాళీగా ఉన్న 150ఏఈల నియామకానికి టీజీఎస్‌ఎస్సీకి నివేదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలాత్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి, దేవరకొండ ఎమ్మెల్యేలు సామేలు, బాలునాయక్, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఆర్అండ్‌బీ ఎస్ఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వేలిముద్రలకు సెలవిక



- ఇక నుంచి ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీకి సన్నాహాలు
- పింఛన్‌దారులకు ప్రభుత్వం చేయూత
- ప్రత్యేక యాప్‌ను రూపొందించిన సెర్ప్

ప్రభుత్వం పేదలతోపాటు పలు చేతివృత్తిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తోంది. అయితే వయస్సు మీద పడటంతో వృద్ధుల వేళ్లు మడతలు పడతాయి. దీంతో వేళ్లపై ఉండే గీతలను ఫింగర్ ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. ఫలితంగా కొన్నేళ్లుగా చాలామంది వయో వృద్ధులు సకాలంలో పింఛన్లు పొందలేక తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. వేలిముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో ఫింఛన్ చెల్లింపులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు మృతి చెందిన లబ్ధిదారుల పేర్లను తొలగించకుండా పింఛన్లు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం పింఛన్ల పంపిణీపై కొత్త నిర్ణయాన్ని తీసుకుంటోంది.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

పింఛన్‌దారులకు మేలు చేకూరేలా చర్యలు చేపడుతోంది. జిల్లాలో మొత్తం 17 మండలాలు, 428 గ్రామపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీల్లో మొత్తం 99,402 పింఛన్‌దారులు ఉన్నారు. అన్నిచోట్ల కూడా పింఛన్‌దారులకు స్కానర్ల సమస్య నెలకొంది. గ్రామ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నేషన్(ముఖ గుర్తింపు) ఆధారిత పింఛన్ పంపిణీకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌కు రూపకల్పన చేసింది. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు తగిన శిక్షణను అందించి, పింఛన్లను వేలిముద్రతో పనిలేకుండా ముఖాన్ని యాప్ గుర్తిస్తుంది. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పింఛన్లు పొందవచ్చు. మృతి చెందినవారు, వలస వెళ్లిన వారి పూర్తి వివరాలు కూడా తెలిపిపోతుంది. వారి పింఛన్లు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నెల నుంచే ముఖ ఆధారిత పింఛన్ పంపిణీ అమలుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

వేలిముద్రలను గుర్తించని స్కానర్లు

పింఛన్ల పంపిణీలో చాలా మందికి సమస్యలు ఎదురవుతున్నాయి. జిల్లాలో చేయూత పథకం కింద వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కల్లుగీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు మొత్తం 99,402మంది లబ్ధిదారులు పింఛన్లు పొందుతున్నారు. వృద్ధుల వేలిముద్రలు ఫింగర్‌ప్రింట్ స్కానర్లు గుర్తించడంలేదు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో వృద్ధులు పింఛన్లు పొందేందుకు నాలుగైదు సార్లు స్కాన్ చేయాల్సి వస్తుంది. ఒకరోజు వేలిముద్రలు స్కాన్ కానిపక్షంలో మరో రోజు కూడా గ్రామపంచాయతీ, మునిసిపాలిటీల్లో పింఛన్ల పంపిణీ కేంద్రానికి రావాల్సి వస్తుంది. దీనికి తోడు పింఛన్‌పంపిణీ చేసేవారికి కూడా ఒక్కో లబ్ధిదారుని నాలుగైసార్లు స్కాన్ చేయడంతో సమయం కూడా చాలా పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ముఖ ఆధారిత పింఛన్‌తో లబ్ధిదారులతోపాటు పింఛన్లు పంపిణీ చేసే సిబ్బందికి కూడా తిప్పలు తప్పనున్నాయి.

యాప్ అందుబాటులోకి వచ్చేలోపు శిక్షణ

ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ ఆధారిత పింఛన్లు పంపిణీపై కసరత్తు చేస్తుండటంతో, యాప్ పనితీరుపై మొదటగా ఉన్నతాధికారులకు శిక్షణను పూర్తిచేసింది. జిల్లాస్థాయిలో డీఆర్‌డీఏ, మునిసిపల్...

- మిగతా 7వ పేజీలో...

ఫిట్‌నెస్ లేని స్కూల్ వ్యాన్‌లపై చర్యలు తీసుకోవాలి

చింతపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి అంజయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ సెక్రటరీ ఎస్.కే.శంషోద్దీన్ మం డలంలో చాలా పాఠశాలలు ఫిట్‌నెస్ లేకుండా వ్యాన్‌లో విద్యార్థులను తరలిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం ఇచ్చిన ఎర్ర చిన్న తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

కొండమల్లేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లిలోని సాగర్ రోడ్డులో ని జేబీ కాలనీలో నివాసం ఉంటున్న నోముల వీరయ్య భార్య అనిత 10 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో వీరయ్యతో పాటు పదో తరగతి చదువుకున్న స్నేహితులు బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వే లు అందజేశారు. కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, బోడ యాదగిరి, ఎ.శశిధర్‌రెడ్డి, ఎన్.కన్వీనర్‌లాల్, సతీష్, వెంకటయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర


చింతపల్లి జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న భక్తులు

చింతపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇస్కాన్, హరే కృష్ణ సేవా సమాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం జగన్నాథ రథయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి దేవాలయం నుంచి శ్రీషిర్డీ సాయిబాబా ఆలయం వరకు రథయాత్ర కొనసాగింది. భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. ప్రజలు రథంలోని జగన్నాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చింతపల్లి మండల కేంద్రం భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు కోలాట నృత్యాలు, భక్తులు భజనలు కీర్తనలు నృత్యాలు నిర్వహించారు. యాత్రలో చింతపల్లి, మర్రిగూడ, యాచారం, మర్రిగూడ, దేవరకొండ, కొండమల్లేపల్లి నుంచి భక్తులు తరలివచ్చి జగన్నాథుని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి సాయిసన్నిధి ట్రస్టు చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు, చెనమోని రాములు, ఆలయ కమిటీ చైర్మన్ కామిరిశెట్టి వెంకటయ్య, మాజీ సర్పంచి ముచ్చర్ల యాదగిరి, సహకార సంఘం చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

భాగ్యనగర అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక బస్సులు

దేవరకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసం పురస్కరించుకొని దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్‌లోని భాగ్యనగర అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో నుంచి ప్రతి మంగళ, శుక్ర, శనివారం ఉదయం 4 గంటలకు బయలుదేరి రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయం, గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయం, జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయం, బల్కంపేట ఎల్లమ్మతల్లి ఆలయం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం, కొత్తపేట అష్టలక్ష్మి ఆలయం ఒకే రోజు ఆరు ఆలయాలను దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణ చార్జీలు రూ.800 నిర్ణయించినట్లు తెలిపారు.

దేవరకొండలో ముసురు.. మోస్తరు వర్షం

దేవరకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు ముసురుతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని రైతులు 1.40 లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు సీజన్ ఆరంభంలో విత్తారు. వర్షం కురవకపోవడంతో మొలకలు ఎండుదశకు చేరుకుంటుండడంతో నీటి వనరులు ఉన్న రైతులు బోర్లు, బావుల వద్ద స్ప్రింక్లర్లతో నీటిని అందిస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

హాలియా,జూలై 2(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అనుముల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. హాలియా మునిసిపాలిటీ పరిధిలోని 7,8,9 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజలో పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, మాజీ వైస్ చైర్‌పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, ప్రసాద్‌బాబు, తక్కెళ్లపల్లి సైదులు, జూపల్లి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, గోర్ల ఈదయ్య, నకిరేకంటి సైదులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికులకు అండగా 'నమస్తే' పథకం


యూజీడీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రారంభించిన నమస్తే(నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్)పథకం చెత్త ఏరుకునే కార్మికులకు అండగా ఉంటుందని మునిసిపల్ కమిషనర్ గుణవేణి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థతో భాగస్వామ్యంతో మునిసిపల్ సిబ్బంది, చెత్త ఏరుకునే కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య విభాగానికి సంబంధించి పనులు చేసుకునే పట్టణ పరిధిలోని 200 మందిని గుర్తించి వారికి ఆర్థిక, వైద్య, బీమా సేవలందిస్తామన్నారు. పావలా వడ్డీకి రుణాలు, రూ. 5 లక్షల వరకు ఆయుష్మాన్ భారత్ వైద్యసేవలు, 60 ఏళ్ల వయస్సు నిండిన కార్మికులకు పింఛన్ అందించడంతో పాటు చెత్త ఏరుకునే వారి పిల్లల విద్యకు చర్యలు తీసుకునేదే నమస్తే పథకమన్నారు. నవజీవన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోర్డినేటర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని కార్మికులు నమస్తేను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ శ్వేత, సంస్థ ప్రతినిధి లక్ష్మీకాంతమ్మ, రెవిన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, శానిటరీ ఎస్ఐ వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు..

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పునఃనిర్మాణ పనుల సందర్భంగా పట్టణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశించారు. అండర్‌గ్రౌండ్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు.పనుల్లో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో తీసిన గుంతలలో వర్షపు నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పైప్‌లైన్ అమర్చిన వెంటనే గుంతలు పూడ్చాలని, సక్రమంగా క్యూరింగ్ చేయాలన్నారు. అమృత్ నిధులతో పబ్లిక్ హెల్త్ శాఖ చేపట్టిన పనులను మునిసిపల్ ఇంజినీర్లు పర్యవేక్షించాల్సిన అవసరముందన్నారు.

మిర్యాలగూడ వాసికి బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డు

మిర్యాలగూడ టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడకు చెందిన అంతర్జాతీ య వాలీబాల్ క్రీడాకారుడు అమరవాది భాగ్యరాజ్ బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డు అందుకున్నాడు. జాతీయ, అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపుతూ పలు పతకాలు అందుకున్న భాగ్యరాజ్ చెన్నైలో నిర్వహించిన జీఎస్టీ సెలబ్రేషన్స్‌లో ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన ఎస్ఆర్ఎం స్పోర్ట్స్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.భాగ్యరాజ్ అవార్డు అందుకోవడంపై క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

'పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి'

దేవరకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండలో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బడిబాట నిర్వహించి దేవరకొండ మోడల్‌స్కూల్‌లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో అందలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో యజమాన్యాలు అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పాత్లావత్ లక్ష్మణ్, హరికృష్ణ, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైంది

దేవరకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): వైద్య వృత్తి పవిత్రమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు బెజవాడ శేఖర్, పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్ అన్నారు. బుధవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ డాక్టర్‌గా అవార్డును అందుకున్న దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రకాష్, డాక్టర్ శాంతి స్వరూపను శాలువాతో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండాల అంజయ్య యాదవ్, చండీశ్వర్, శంకర్, సహదేవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

సామాజిక సేవలతోనే గుర్తింపు

మిర్యాలగూడటౌన్, జూలై2(ఆంధ్రజ్యోతి): వైద్య సేవల్లో ప్రత్యేక గుర్తింపు పొంది, ఏషియన్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందుకున్న పగిడిమర్రి గోవర్ధనాచారి- పద్మ దంపతులను విశ్వబ్రాహ్మణ సంఘం బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి, ఇనుగుర్తి గోవర్ధనాచారి, వెంకటాచారి, ఈశ్వరాచారి, లక్ష్మణాచారి, దుర్గాప్రసాద్, వాసు, రామాచారి పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

హాలియా, జూలై 2(ఆంధ్రజ్యోతి): హాలియాలోని నిర్మల పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఎన్ఎస్ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల రబ్బర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే చదువుని ఇష్టంతో కష్టపడి చదివాలని సూచించారు. వ కార్యక్రమంలో నల్లగొండ సుధాకర్, పొదిల శ్రీను, సురభి రాంబాబు, అశోక్, మొగులయ్య, బొడ్డుపల్లి మురళి, సాయి, రాజేష్, అనిల్, మధు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.